సూర్య 18 వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 18 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 236

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ బహుళ సప్తమి ఉ.10.39, పూర్వాభాద్ర రా.9.58 వర్జ్యం ఉ.6.36 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.23 వరకు

నష్టాల్లో స్టాక్
## మార్కెట్‌లు



5 లో

● ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య తీవ్రమవుతున్న యుద్ధ వాతావరణం ● టెహ్రాన్‌ను ఖాళీ చేయాలన్న ట్రంప్ సూచనతో పెరిగిన ఆందోళన ● 212 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

కాల్పుల విరమణ కాదు,
## ఇక ముగింపే



6 లో

● ఖొమైనీని చంపితే యుద్ధం ముగుస్తుందన్న నెతన్యాహు ● ఈ చర్యతో పరిస్థితి తీవ్రతరం కాదని వ్యాఖ్య ● ఇరాన్ తమను అణుయుద్ధం అంచుకు తీసుకొస్తోందన్న నెతన్యాహు

## జాతీయ విద్యా విధానం దేశానికే గేమ్ ఛేంజర్

● అన్ని రాష్ట్రాలు దాన్ని అమలు చేయాలి ● భాషల ఆధారంగా దేశం విడిపోతే భరించలేం ● కొందరు దేశ భాషల పట్ల వ్యతిరేకత చూపడం సరికాదు ● అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ఎదుగుతోంది ● ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



6 లో

జీ7 శిఖరాగ్ర సదస్సులో
# ప్రధాని మోడీ

● కెనడా చేరుకున్న ప్రధాని ● 2015 తర్వాత మోడీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి ● ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత తొలగిన దౌత్య సంబంధాలు



6 లో

మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కెనడా కు చేరుకున్నారు. అక్కడ జరగనున్న జీ7 సదస్సులో మోదీ పాల్గొననున్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సులో పాల్గొనున్నారు. ఈక్రమంలో సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) కెనడాలో కాల్గరీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది.

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో
# లక్ష కోట్లు దోపిడి

● ప్రమాదకరమైన డిజైన్‌తో ప్రాజెక్టు నిర్మించారు ● బీఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమంటున్నారు ● కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదు ● బహిరంగ సభలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, ఎంపీ కడియం కావ్య మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర ● ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు ● ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



3 లో

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దోపిడి చేసిందని ప్రమాదకరమైన డిజైన్ తో ప్రాజెక్టు నిర్మించారని బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమంటున్నారని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు.

తప్పుడు ప్రచారాలు
## నమ్మవద్దు



6 లో

● 2027 జనగణనలో కులగణన కూడా ఉంటుంది ● కొందరు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు ● కేంద్ర హెూంశాఖ అధికార ప్రతినిధి క్లారిటీ

2027లో జరగనున్న జన గణనలో భాగంగా కులాల సమాచారాన్ని కూడా సేకరిస్తామని కేంద్ర హోంశాఖ సోమవారం వెల్లడించింది. జన గణనపై కేంద్ర సర్కారు విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో కులగణన ప్రస్తావన లేదంటూ కొందరు తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని తెలిపింది.

## రాబర్ట్ వాద్రాకు ఈడీ సమన్లు



● సంజయ్ భండారీ మనీలాండరింగ్ కేసులో సమన్లు ● నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

వివరాలు-6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


బనకచర్లపై సచివాలయంలో
# ఉత్తమ్ సమావేశం

● ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి ● ప్రత్యేక అతిథులుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు అహ్వానం ● అందుబాటులో ఉన్న లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అహ్వానించిన మంత్రి ● హాజరుకానున్న తెలంగాణా లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ● గోదావరి-బనకచర్లపై తదుపరి చర్యలకు కార్యాచరణ ప్రణాళికకు సన్నాహాలు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును మరింత గట్టిగా ప్రతిఘటించడంతో పాటు కేంద్ర జలసంఘం అనుమతులు ఇవ్వకుండా ఒత్తిడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో లోకసభ,రాజ్యసభ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.



2 లో

కేటీఆర్‌కు మరింత
# ఉచ్చు

ఐఏఎస్ అరవింద్‌కు చెక్!



2 లో

ఫార్ములా-ఈ రేస్ కేసు. కేటీఆర్ను ఇప్పటికే ఏసీబీ 8 గంటలు ప్రశ్నించింది. సెల్ఫోన్స్ సీజ్ చేయాలని చూసింది. కానీ, ముందే జాగ్రత్త పడిన కేటీఆర్.. విచారణకు మొబైల్ ఫోన్లు తీసుకురాలేదు. ఆనాడు వాడిన ఫోన్లు ఇవ్వాల్సిందేనంటూ ఏసీబీ అల్టిమేటం జారీ చేసింది.

ప్రభుత్వ టీచర్ల పిల్లలు కార్పోరేట్‌కు
# సర్కారు బడి బాగుపడేదెలా

● ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు యత్నం ● మారని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తీరు ● తమ పిల్లల్ని ప్రైవేటు, కార్పోరేటు పాఠశాలలకు పంపుతున్నారు ● ఇలా అయితే.. సాధారణ ప్రజల్లో నమ్మకం వచ్చేది ఎలా?



2 లో

ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. అన్ని స్థాయిల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రభుత్వ టీచర్లలో బోధనా సామర్థ్యం పెంచేందుకు ఈసారి శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పటికే.. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా మారాయి.

## అంతా ఇంతే!




విమాన ప్రయాణాలన్నీ రద్దు చేసుకొని రైల్లో ప్రయాణించండి

బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత
# కాంగ్రెస్, బీజేపీలదే

● బీసీ రిజర్వేషన్లపై సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి ● బీసీలను బలిపశువులను చేయాలని చూసే రాజకీయ పార్టీల భరతం పడతాం ● బీసీ రిజర్వేషన్ల పెంపుపై 18 నెలలు ఆగిన రాష్ట్ర ప్రభుత్వం, 18 రోజులు ఆగలేరా ?● బీసీలను మోసం చేయాలని చూస్తే బీజేపీ, కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం ● బీసీ రిజర్వేషన్లపై త్వరలోనే పెరేడ్ గ్రౌండ్‌లో లక్ష లాది మందితో బీసీల సింహ గర్జన సభ నిర్వహిస్తాం

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు హామీ ఇచ్చిన ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యతను కాంగ్రెస్, బిజెపి పార్టీలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి నేతలు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని బీసీ సంఘాల నేతలు నేడు తీవ్రంగా హెచ్చరించారు




వివరాలు-3లో

రాష్ట్రంలో సైబర్ నేరాలు
# తగ్గుతున్నాయి

రాష్ట్ర డీజీపీ జితేందర్




3 లో

## నేటి నుండి తెలంగాణ టెట్ ఎగ్జామ్స్




3 లో

● ఈ నెల 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ ● 9 రోజుల పాటు 16 సెషన్లలో పరీక్షలు ● 15 జిల్లాల్లో 66 కేంద్రాల ఏర్పాటు చేసిన అధికారులు

తెలుగు రాష్ట్రాల్లో
# భారీ వర్షాలు



3 లో

రెండు తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎండా కాలంలో వర్షాలు దంచికొట్టాయి. ముఖ్యంగా మే నెలలో అయితే ఎండలకు బదులు వానలు కురిచాయి. ఇప్పుడు వర్షా కాలం ప్రారంభమైన వర్షాలు కొట్టడం లేదు. దీంతో ఏపీ, తెలంగాణ రైతులు వరుణ దేవుడి వైపు చూస్తున్నారు. రెండు వారాల క్రితం రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీ అయిపోగా.. ప్రస్తుతం ఏం పనులు లేక ఖాళీగా ఉన్న పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఫోన్ ట్యాపింగ్‌తో.. ముగ్గురు బీజేపీ నేతలకు ఉచ్చు!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు తీగ లాగుతుంటే పెద్ద డొంకే కదులుతోంది. ప్రభాకర్‌రావు కనుసన్నల్లో పెద్ద నెట్వర్కే నడిచింది. వాళ్లు, వీళ్లు.. ఈ పార్టీ ఆ పార్టీ అనే తేడా లేకుండా.. వందలాది లీడర్లు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారు. గత ఎన్నికల ముందు ఆ పనిలో మరింత జోరు పెంచారని తెలుస్తోంది. నవంబర్ 15 తర్వాత.. ఏకంగా 600 మంది ఫోన్లపై నిఘా పెట్టారని విచారణలో వెల్లడవుతోంది. మావోయిస్టు సానుభూతిపరులు, వాళ్లకు ఆర్థికసాయం అందజేస్తున్న అనుమానితులు.. అనే కేటగిరిలో తమకు కావలసిన వారి ఫోన్ నెంబర్లు చేర్చి.. రివ్యూ కమిటీ నుంచి ప్రభాకర్ రావు అనుమతులు పొందినట్టు తెలుస్తోంది. ఆ తర్వాత ప్రణీత్‌రావు అండ్ టీమ్ కలిసి ఎలక్షన్ మంత్లో విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేశారని బయటపడుతోంది.

**బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్**

కాంగ్రెస్, బీజేపీతో పాటు బీఆర్ఎస్ నేతలపైనా నిఘా పెట్టారట. రహస్యంగా ఫోన్ సంభాషణలు వినడం.. అందులో మాట్లాడుకున్న కీలక విషయాలను పైవారికి చేరవేయడమే వారి పని. అప్పట్లో పార్టీ మారాలనుకున్న గులాబీ నేతల సంగతి అలానే తెలుసుకుని వారిని బెదిరించారని తెలుస్తోంది. ఇక కాంగ్రెస్, బీజేపీ నేతలకు డబ్బు సాయం చేసే వారి గుట్టు తెలుసుకుని.. పోలీసులతో రెడ్ హ్యాండెడ్గా రైడ్ చేసి పట్టుకున్నారని చెబుతున్నారు. ఆ బాధితుల లిస్ట్లో ఉన్న పలువురు బీజేపీ నేతలను ఎంక్వైరీకి పిలిచింది సిట్.

**విచారణకు పిలిచిన సిట్**

బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు హాజరుకానున్నారు. బుధవారం రావాలని సిట్ ఆ ముగ్గురికీ సమాచారం ఇచ్చింది. అయితే.. హాజరయ్యేందుకు బీజేపీ ఎంపీలు సమయం కోరారు. ఈ నెల 22న వస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ముగ్గురు బీజేపీ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. 2023 నవంబర్ 15 నుంచి ట్యాప్ చేసినట్లు ఆధారాలు సేకరించింది. బీజేపీ నేతలు, వాళ్ల ముఖ్య అనుచరులు, కుటుంబ సభ్యుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. బీజేపీ నేతల రాజకీయ ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తెలుసుకున్న ప్రభాకర్ రావు.. బీజేపీ నేతలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారి ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు.

# ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో తలదించుకో

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీసీ చీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు.ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్కను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్కు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



## విద్యార్థులకు సహకారం అభినందనీయం

**బిజెపి నేత దేవరకద్ర బాలన్న**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విద్యార్థులకు ఉచితంగా సహకారం అందించడం అభినందనీయమని బిజెపి నాయకులు దేవరకద్ర బాలన్న అన్నారు. జన సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తకోట మండలంలోని పాలెం గ్రామంలో బీసీ కాలనీ, ఎస్సీ వాడలో ఉన్న ప్రైమరీ స్కూల్ లలో విద్యార్థులకు జన సురక్ష ఫౌండేషన్ మెంబర్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జన సురక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ మానవత్వం పరమోదర్మం అన్న ఆదర్శంతో ముందడుగు వేసిన జన సురక్ష ఫౌండేషన్ , సామజిక బాద్యతను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరికి ఉపయోగ పడే విదంగా నూతన కార్యక్రమాలను రూపొందిస్తూ ముందుకు సాగుతోంది ఈ కార్యక్రమం లో విద్యార్థులు అవసరాలను దృష్టిలో వుంచుకొని ఉచితంగా నాణ్యమైన బ్యాగులను పంపిణి చేయడం ద్వారా వారి విద్యాబ్యాసంలో చిన్నపాటి మద్దతు అందించాలనే సంకల్పం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను దేవరకద్ర నియోజక వర్గం లోని ప్రతి గ్రామంలో నిర్వహించడానికి ఆసక్తి వున్నా యువతీ యువకులు , ఫౌండేషన్ సబ్యులు గా చేరాలనుకున్న వాళ్ళు 83400 65145 నెంబరు ను సంప్రదించాలని దేవరకద్ర బాలన్న గారు తెలియచేసారు ఈ కార్యక్రమం లో.. ఉండే బాలకృష్ణ మాదిగ, జనిగే శ్రీశైలం యాదవ్, పెద్ది సత్యనారాయణ ముదిరాజ్, పెద్ది రవి ముదిరాజ్,సంద శ్రీనివాసులు ముదిరాజ్, సంద రాజు ముదిరాజ్, పెద్ది మన్యంకొండ ముదిరాజ్, చింతకాయల పాపన్న ముదిరాజ్, చింత కాయల బాలయ్య ముదిరాజ్, జెనిగే కురుమూర్తి యాదవ్, దేశి కురుమూర్తి యాదవ్, డీజే మూర్తి, గ్రామ పెద్దలు, స్కూల్ యాజమాన్యం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల సీఎండీలతో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సమీక్ష

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నూతనంగా ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి గా భాద్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్ ఐఏఎస్ హైదరాబాద్ లోని విద్యుత్ సంస్థల సీఎండీ లతో మంగళ వారం సమీక్ష నిర్వహించారు. ముందుగా విద్యుత్ సౌధ లోని తెలంగాణ ట్రాన్స్ కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, ఐఏఎస్ తో సమీక్ష నిర్వహించినంతరం స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్, ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం మింట్ కాంపౌండ్ లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ తో సమీక్ష నిర్వహించి అనంతరం డేటా సెంటర్, ఇతర విభాగాలను సందర్శించారు. ఈ సందర్భముగా సీఎండీ లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రాష్ట్రం లోని విద్యుత్ సరఫరా – పంపిణి వ్యవస్థ గురించి వివరించారు. రాష్ట్రం లో డిమాండ్ ఏ ఏడాదికి ఆ ఏడాది సగటున 10 % వృద్ధి నమోదు చేస్తున్నదన్నారు. ముఖ్యంగా దక్షిణ డిస్కం పరిధిలోని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో డిమాండ్ 15 –20 శాతం వరకు నమోదవుతున్నదని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో 17162 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదయిందన్నారు. దక్షిణ డిస్కం లో 2023 తో పోలిస్తే 2024 లో గరిష్ట డిమాండ్ 5.36 % పెరగగా, గతేడాదికి – ఈ ఏడాదికి డిమాండ్ 11.71 శాతం వృది నమోదయ్యిందని వివరించారు. విద్యుత్ సంస్థలు ఐదేండ్ల ప్రణాళిక రూపొందించి భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు నూతన సబ్ స్టేషన్, అదనపు ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భముగా ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిన నవీన్ మిట్టల్ ఐఏఎస్, విద్యుత్ సంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లకు పలు సూచనలు చేసారు.

తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధి ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రం గా ఉండటంతో ఇక్కడ వార్షిక విద్యుత్ డిమాండ్ మరింత ఎక్కువ గా నమోదయ్యే అవకాశం ఉంటుందన్నారు.

సరఫరా మరియు పంపిణి వ్యవస్థ ఏర్పాటు కోసం అన్ని సంస్థలు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అధికారులు, సిబ్బంది నిత్యం అప్రమతంగా వుంటూ వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# బనకచర్లపై సచివాలయంలో సమావేశం

- ముఖ్య అతిధులుగా హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అతిధులుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు అహ్వానం
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అందుబాటులో ఉన్న లోకసభ, రాజ్యసభ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అహ్వానించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- గోదావరి-బనకచర్ల పై తదుపరి చర్యలకు కార్యాచరణ ప్రణాళికకు సన్నాహాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును మరింత గట్టిగా ప్రతిఘటించడంతో పాటు కేంద్ర జలసంఘం అనుమతులు ఇవ్వకుండా ఒత్తిడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో లోకసభ,రాజ్యసభ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ సమావేశంలో ప్రత్యేక అతిధులుగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లను అహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి సమావేశానికి అహ్వానించారు. అందుబాటులో ఉన్న లోకసభ సభ్యులు,రాజ్యసభ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ మేరకు నేడిక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,తాను 2025 జూన్ 3 న కొత్త ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ను స్వయంగా కలసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరవున అభ్యంతరాలను లేవ నెత్తిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అందుకు ప్రతిగా స్పందించిన కేంద్రమంత్రి సి.ఆర్ పాటిల్ స్పందిస్తూ 2025 మే 28 న తనకు రాసిన లేఖలో గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన డి.పి.ఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు అందలేదని చెబుతూనే అది అందిన మీదట నీటి కేటాయింపులలో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు,ట్రిబ్యునల్ తీర్పులు,అంతర్ రాష్ట్ర ఒప్పందాలతో పాటు 2014 ఆంధ్రప్రదేశ్ వునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నకే సమీక్షిస్తామన్నారు. తిరిగి 2025 జూన్ 13 న తిరిగి తాను కేంద్ర జలశక్తి మంత్రికి రాసిన లేఖలో గోదావరి–బనకచర్ల లింక్ పథకంపై అభ్యంతరాలను తెలియపరచడం జరిగిందన్నారు.అంతే గాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులను కేంద్ర జల సంఘం నిలువరించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన ఉటంకించారు. వీటన్నింటినీ సమీక్షించిన మీదట గోదావరి–బనకచర్ల విషయంలో భవిష్యత్ లో అనుసరించాల్సిన వ్యూహం పై బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో లోకసభ, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పటు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.. సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# కేటీఆర్‌కు మరింత ఉచ్చు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫార్ములా–ఈ రేస్ కేసు. కేటీఆర్ను ఇప్పటికే ఏసీబీ 8 గంటలు ప్రశ్నించింది. సెల్ఫోన్స్ సీజ్ చేయాలని చూసింది. కానీ, ముందే జాగ్రత్త పడిన కేటీఆర్.. విచారణకు మొబైల్ ఫోన్లు తీసుకురాలేదు. ఆనాడు వాడిన ఫోన్లు ఇవ్వాల్సిందేనంటూ ఏసీబీ అల్టిమేటం జారీ చేసింది. ఫోన్లు అయితే ఇస్తారేమో కాని అందులో డేటా డిలీట్ చేసి ఉంటారుగా? అనే డౌట్ కూడా ఉంది. గతంలో ఢిల్లీ లిక్కర్ కేసులోనూ కవిత అలానే చేశారు. దర్యాప్తు సంస్థలకు అందజేసిన తన మొబైల్ ఫోన్లలోని డేటా అంతా డిలీట్ చేశారని అన్నారు. కానీ, ఆ డేటాను రీట్రవ్ చేశారు అధికారులు. కేసులో అవే కీలక సాక్ష్యాలుగా మారాయి. ఇప్పుడు కేటీఆర్ విషయంలోనూ అదే జరగబోతోందా? ఆయన సెల్ ఫోన్స్లో కీలక సమాచారం దాగుందా? ఆ ఫోన్లు ఏసీబీ చేతికి చిక్కితే.. కారు రేసు ఖేల్ ఖతమేనా?

సెల్ఫోన్స్, ల్యాప్టాప్స్.. అవే కీలకమా?

ఏసీబీ విచారణలో మరిన్ని విషయాలు వెల్లడవుతున్నాయి. కంపెనీతో ఫార్ములా ఈ కార్ రేసింగ్ సంబంధించి కేటీఆర్ మెయిల్స్ ద్వారా సంప్రదింపులు జరిపారు. రూ.55 కోట్ల నగదు హ్యా ఖజానా నుంచి కంపెనీకి బదిలీ చేశారు. తాను చెప్తేనే అధికారులు ఆ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేశారని ఏసీబీ ముందు కేటీఆర్ స్టేట్మెంట్ ఇచ్చారు. అందుకే, సెల్ఫోన్స్తో పాటు ఆయన వాడిన ల్యాప్టాప్స్ కూడా విచారణలో కీలకం కానున్నాయి. ఈసారి ఎంక్వైరీకి వచ్చేటప్పుడు ఆ సమయంలో వాడిన ల్యాప్ టాప్స్ తీసుకురావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ల్యాప్టాప్లో సమాచారం ఆల్రెడీ డిలీట్ చేసి ఉంటే.. తిరిగి రీ ట్రీవ్ చేసేందుకు ఏసీబీ సిద్ధమవుతోంది.

**ఐఏఎస్ అర్వింద్‌కు చెక్!**

ఐఏఎస్ అర్వింద్ ఎక్కడ?

ఇక, ఈ కేసులో ఆనాటి మంత్రి కేటీఆర్ ఎంత ముఖ్యమో.. సీనియర్ అర్వింద్ కుమార్ సైతం అంతే ఇంపార్టెంట్. ప్రస్తుతం ఆయన దేశంలో లేరు. నెల రోజుల లీవ్పై ఫారిన్ టూర్ వెళ్లారు. అదేంటి? ఫార్ములా ఈ కార్ రేస్ కేసు కీలక దశకు చేరిన ఈ సమయంలో అర్వింద్ కుమార్కు లీవ్ ఎలా ఇచ్చారు? ఎవరు ఇచ్చారు? ఎవరికి చెప్పి ఇచ్చారు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అర్వింద్ను కేటీఆరే విదేశాలకు పారిపొమ్మని పంపించారంటూ కాంగ్రెస్ లీడర్లు పొలిటికల్ స్టేట్మెంట్స్ కూడా ఇస్తున్నారు.

సీఎంకు తెలీకుండానే లీవ్..

ఐఏఎస్ అర్వింద్ కుమార్కు ఏప్రిల్ 15న అప్పటి శాంతికుమారి నెలరోజులు లీవ్ మంజూరు చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాకుండానే లీవ్ ఇచ్చారనే చర్చ జరుగుతోంది. రెండజులుగా అర్వింద్ కోసం ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.

లీవ్ క్యాన్సిల్.. డెడ్లైన్..

ఫార్ములా ఈ కార్ రేసులో ఏ2గా ఐఏఏఎస్ అర్వింద్ కుమార్ ఉన్నారు. ఆయన లీవ్పై వివాదం ముదురుతోంది. అర్వింద్కు ఇచ్చిన సెలవులను అర్థాంతరంగా రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెంటనే తిరిగి రావాలని ఆదేశించారు. ప్రస్తుతం యూరప్ ట్రిప్లో ఉన్న అర్వింద్.. జూన్ 21న హైదరాబాద్లో అందుబాటులో ఉండాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. కేటీఆర్ తర్వాత మరోసారి అర్వింద్ను ఎంక్వైరీ చేయాలని ఏసీబీ భావిస్తోంది.

## ప్రభుత్వ టీచర్ల పిల్లలు కార్పోరేట్‌కు..

# సర్కారు బడి బాగుపడేదెలా సారూ..?

- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు యత్నం
- మారని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తీరు
- తమ పిల్లల్ని ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు పంపుతున్నారు
- ఇలా అయితే.. సాధారణ ప్రజల్లో నమ్మకం వచ్చేది ఎలా?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. అన్ని స్థాయిల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రభుత్వ టీచర్లలో బోధనా సామర్థ్యం పెంచేందుకు ఈసారి శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పటికే.. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా మారాయి. మంచి భవనాలు, రంగురంగుల బొమ్మలతో గోడలు, అత్యాధునిక వసతులతో క్లాస్ రూమ్లు, నాణ్యమైన విద్యాబోధన, పైగా ఇంగ్లిష్ మీడియం కూడా ప్రవేశ పెట్టారు. ప్రభుత్వం ఏం చేసిన కొందరి తీరు మాత్రం మారడం లేదు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల తీరు మాత్రం అస్సలు మారడం లేదు. వాళ్లు మాత్రం తమ పిల్లలను ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు.. బడి బాట లాంటి కార్యక్రమాల్లో మాత్రం సాధారణ ప్రజల పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపాలని నినాదాలు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇప్పటికీ సర్కారు పాఠశాలలపై నమ్మకం కలగడం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కావాలి.. కానీ ప్రభుత్వం బడి వద్దా? అంటూ నిలదీస్తున్నారు. కానీ ఆయా ఉపాధ్యాయులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. మొదట ఈ టీచర్ల తీరులో మార్పు రావాలని యువకులు కోరుతున్నారు. మీరే ప్రభుత్వ పాఠశాలలను విశ్వసించకుంటే.. సాధారణ ప్రజలు ఎలా నమ్ముతారు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ప్రైవేటు శక్తులు విద్యను వ్యాపారంలా మార్చేశాయి. మధ్యతరగతి కుటుంబం ఇద్దరు పిల్లలను కూడా ప్రైవేటు బడుల్లో చదివించలేకపోతోంది. జీతం కంటే పాఠశాలల ఫీజులే అధికమవుతున్నాయి. అయినా తమ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులు రాత్రంబవళ్లు కష్టపడుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు.

సర్కారు బడులు రాను రాను మారుతున్నాయి. ఇటీవల రేవంత్ ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ.. ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఇటీవల పరస్పర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్టెక్ సదుపాయాలు కల్పించనుంది.

ఆ ఆరు సంస్థలు ఇవే..

నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్స్టెప్ ఫౌండేషన్: కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ప్లాట్ఫాంతో 540 పాఠశాలల్లో ఇప్పటికే పనిచేస్తోంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో ఐదు వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు తన సేవలు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు గణితంలో ప్రాథమికాంశాలను ఈ సంస్థ బోధిస్తుంది.



ఫిజిక్స్ వాలా: ఇంటర్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్యాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్పోణంలో విద్యార్థులకు శిక్షణ అందిస్తుంది.

ఖాన్ అకాడమీ: రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది.

ప్రజ్వల ఫౌండేషన్: 6–12వ తరగతి వరకూ విద్యార్థులకు బాలసురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.

పైజామ్ ఫౌండేషన్.. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యుటేషనల్ థింకింగ్పై శిక్షణ ఇస్తుంది.

ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ: రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేల మందికి పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు.. బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది.

## 19న మందకృష్ణ మాదిగకు ఘన సత్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 19న వి ఎచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి జరగబోయే సన్మాన సభ విజయవంతానికి పిలువు ఇచ్చారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగకు ఈనెల 19 హైదరాబాద్ లోని నాగోల్ శుభం కన్వెన్షన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ కోరారు. ఈ రోజు మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్య క్షుడు వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా మంద కృష్ణ మాదిగ గారికి ఘనంగా సన్మానించడం కోసం తమ కోసం పోరాడిన నేతకు వికలాంగుల సమాజం కృతజ్ఞతగా జూన్ 19వ తేదీన హైదరాబాద్ నాగోలు లోని శుభం కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించడం జరుగుతుంది అని యావత్ వికలాంగుల సమాజం పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలువునిచ్చారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శివ మాదిగ , ఎర్రోళ్ల నర్సింగ్ మాదిగ ,వికలాంగుల నాయకులూ పయ్యావుల రాములు యాదవ్ ,గణేష్ ,అజ్రత్ రెడ్డి ,మీరలా సుశీల ,కేబీ జయహరి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ

**రూ.35 వేలు ఆర్థిక సహాయం అందజేత**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యుడు పెంటూకర్ శ్రీనివాస్ కుటుంబాన్ని సొసైటీ అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ లు మంగళవారం పరామర్శించారు. మల్కాజ్ గిరి లోని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబాకి ఆర్థిక సహాయం కింద మామిడి సోమయ్యతో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు చేసిన 35 వేల రూపాయలను మామిడి సోమయ్య.. దివంగత శ్రీనివాస్ భార్య అర్చన కు అందజేశారు. దాదాపు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన శ్రీనివాస్ ఆర్థికంగా ఏ మాత్రం ఎదగక పోగా..పైగా ఒక పత్రిక నడిపేందుకు పెట్టుబడి కోసం, కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం సొంతింటిని అమ్ముకోవడం బాధాకరమని మామిడి సోమయ్య అన్నారు. భార్య, ఉన్నత చదువులు చదువుకుంటున్న ఇద్దరు కూతుళ్ళుతో కలిసి పదహారేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థికంగా అత్యంత దీనస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు యాజమాన్యాలు గానీ జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇస్తున్న లక్ష రూపాయల సహాయమే నేటికీ ఇస్తున్నారని, ఈ సహాయాన్ని కనీసం 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేతల పోస్ట్ ఊస్ట్..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ అత్యంత సీనియర్ లీడర్లు వాళ్లు.. ఒకే జిల్లాకు చెందిన ఆ ఇద్దరు కీలక నేతలకు మంత్రి పదవులతో పాటు.. జిల్లా ఇంచార్జ్ పదవులు కూడా దక్కాయి. కానీ ఏం జరిగిందో ఏంటో తెలియదు.. సడెన్గా వారి ఇంచార్జ్ పదవులు ఊడాయి. దీనికి కారాణాలేంటన్న దానిపై అధిష్టానం క్లారిటీ ఇవ్వలేదు.. నేతలు నోరు మెదపడం లేదు. ఇంతకీ వారి తొలగింపు వెనకున్న రీజన్స్ ఏంటి? ఎవరా ఇద్దరు సీనియర్ నేతలు?

పది ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్గా పది మంది మంత్రులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన విధానంలో చాలా మార్పులు తీసుకొచ్చింది. అందులో ఒకటి జిల్లాలకు ఇంఛార్జ్ మంత్రులను నియమించడం. మొత్తం పది ఉమ్మడి జిల్లాలకు పది మంది మంత్రులకు ఇంచార్జ్ మంత్రిగా బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారు. లేటెస్టా ముగ్గురు మంత్రులు క్యాబినెట్లోకి రావడంతో.. పాత వారిలో ముగ్గురు మంత్రులకు ఇంచార్జ్ బాధ్యతల నుంచి పక్కన పెట్టారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖను ఏ జిల్లాకు ఇంచార్జ్గా నియమించలేదు. ఇదే ఇప్పుడు అనేక అనుమానాలకు, రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెర లేపింది.

ప్రతి కీలకమైన పనికి ఇంచార్జ్ మంత్రి ఆమోదం

ఈ ఏడాదిన్నర కాలంగా ఇంచార్జ్ మంత్రి ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గ డెవలప్ మెంట్ ఫండ్స్ కూడా ఇంచార్జ్ మంత్రి కనుసన్నల్లోనే రిలీజ్ చేస్తున్నారు. ఇలా ప్రతీ కీలకమైన పనికి ఇంచార్జ్ మంత్రి ఆమోదం ఉంటుండటంతో..ఆ పోస్టు ఫుల్ ప్రియారిటీ పెరిగిందనే చెప్పాలి. అందుకే ముగ్గురు మంత్రులకు ఏ జిల్లా బాధ్యతలు ఇవ్వకుండా ఎందుకు పక్కన పెట్టారనేది పొలిటికల్ సర్కిల్స్లో సీరియస్ డిస్కషన్స్ మొదలయ్యాయి.

సీఎం స్థానానికి సైతం పోటీపడిన ఉత్తమ్, కోమటిరెడ్డి

తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి త్యాగం చేసి మళ్లీ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాకే మంత్రిగా బాధ్యతలు చేపడతానన్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అదే మాట నిజమైంది కూడా. ఇక పీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఆ తరువాత రేవంత్ రెడ్డికి పీసీసీ బాధ్యతలు అప్పగించారు. ఒక దశలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి స్థానానికి పోటి పడిన వ్యక్తులు. సీఎం రేవంత్ రెడ్డి కేబినేట్లో కీలకశాఖలో మంత్రులుగా కొనసాగుతున్నారు ఈ ఇద్దరు నేతలు. కరీంనగర్ ఇంచార్జ్ మంత్రిగా ఉత్తమ్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్గా కోమటిరెడ్డి కొనసాగుతూ వచ్చారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయులుగా ఉన్న వీరిని ఇంచార్జ్ మంత్రులుగా నియమించడం అదనపు గౌరవం లాంటిది. కానీ ఒక్కసారిగా ఇద్దరు ఇంచార్జ్లను తొలిగించడం అందరిని ఆశ్చర్యపరిచింది.

ఉమ్మడి ఏపీలోని ఇంచార్జ్గా కొనసాగిన కోమటిరెడ్డి

ఇంచార్జ్ మంత్రులుగా పని చేయడం ఈ ఇద్దరు నేతలకు కొత్తేమి కాదు. ఉమ్మడి ఏపీలోను కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంచార్జ్ మంత్రిగా పని చేశారు. అధిష్టానం వద్ద వీర విధేయుడిగా ఉన్న ఉత్తమ్ నుంచి ఇప్పటికీ కీలక విషయాల్లోనూ సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకుంటారు. అలాంటి సీనియర్ మంత్రులను పక్కనపెట్టి మొదటిసారి ఎమ్మెల్యే అయ్యి మంత్రి అయిన వారికి ఇంచార్జ్ మంత్రులు కట్టపెట్టింది అదిష్టానం. సీనియర్లను.. అందులోనూ నల్లగొండ జిల్లా వారినే పక్కన పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

తొలగింపుపై స్పందించని అధిష్టానం, మంత్రులు

అసలు ఈ ఇద్దరిని పక్కన పెట్టడానికి కారణమేంటనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. ఈ అంశంపై అటు అధిష్టానం.. ఇటు మంత్రులు.. ఎవ్వరు స్పందించలేదు. చాలా వరకు పని ఒత్తిడి కారణంగా పక్కన పెట్టారనే చర్చ కొనసాగుతోంది. కానీ అందులో వాస్తవం లేదని తెలుస్తోంది. నిజంగా పని ఒత్తిడే కారణమైతే ఇప్పటివరకు మంత్రులు ఎప్పుడో బయట చెప్పేవారు. కాని ఎందుకు తొలిగించారో వారికి కూడా తెలియని పరిస్థితి అనే టాక్ వినిపిస్తోంది. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పని ఒత్తిడి ఉందనుకుందాం. కానీ మంత్రి కోమటిరెడ్డి సంగతేంటనే ప్రశ్న తెరపైకి వస్తోంది.

అదనంగా మరో జిల్లాకు ఇంచార్జ్గా నియమించినా పనిచేస్తాననే కోమటి రెడ్డి

ఎందుకంటే కోమటిరెడ్డి పాలిటిక్స్లో ఫుల్ యాక్టివ్గా ఉంటారు. ఉన్న జిల్లాతో పాటు.. అదనంగా మరో జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా కేటాయించిన బాధ్యతలు నిర్వహిస్తానని చెప్తారు. అలాంటి నేతకు పని ఒత్తిడి అనే కారణం చెప్పి పక్కన పెట్టే సీన్ అయితే కనిపించడం లేదు. మంత్రి ఉత్తమ్ కూడా పని ఒత్తిడే కారణంగానే తొలిగిస్తే ఈ పాటికి ఎప్పుడో ప్రకటన చేసేవారు. కారణం ఏదైనా వారిని తొలగించడంతో ఈ ఇద్దరు సీనియర్ నేతలు పైకి మాట్లాడకున్నా.. లోపల మాత్రం రగిలిపోతున్నారని తెలుస్తోంది. మరి అధిష్టానం దీనిపై ఏమైనా ప్రకటన చేస్తుందా లేక వీరే ఎక్కడైనా బ్లాస్ట్ అవుతారా? అనేది చూడాలి.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకుంటాం



: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. ఇవాళ(మంగళవారం) మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు.విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత.బీసీ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్ రోకో కార్యక్రమం చేపడుతున్నామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో

# లక్ష కోట్లు దోపిడి

- ప్రమాదకరమైన డిజైన్‌తో ప్రాజెక్టు నిర్మించారు
- బీఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమంటున్నారు
- కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదు
- భూపాలపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బహిరంగ సభలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి, ఎంపీ కడియం కావ్య, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర
- ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
- ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 17 మేజర్ న్యూస్: గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దోపిడి చేసిందని ప్రమాదకరమైన డిజైన్ తో ప్రాజెక్టు నిర్మించారని బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాళేశ్వరం బ్రహ్మాండమంటున్నారని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కార్యక్రమానికి ముందు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మోరంచపల్లి నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఉపముఖ్యమంత్రి బట్టి మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ కడియం కావ్యలకు ఘన స్వాగతం పలికారు. మంగళవారం భూపాలపల్లి జిల్లాలో 8.70 కోట్ల విలువైన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అనంతరం భూపాలపల్లి లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ కడియం కావ్యలు మాట్లాడుతూ కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వం రాష్ట్ర సొమ్మును దోపిడీ చేసిందని అత్యంత ప్రమాదకరమైన, డిజైన్ తో నిర్మించిందని ఎన్డిఎస్ఏ చెప్పినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులకు చిన్న పగులు కూడా రాలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని, ఆదాయం లేని కుటుంబాలు ఉండొద్దని.. ఆకలితో ఏ ఒక్కరు బాధపడొద్దని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వమని అభివృద్ధిని ఆగనివ్వమని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు డిమాండ్ వచ్చినా రాష్ట్రంలో ఒక్క నిమిషం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానిదని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకాల కోసం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,992 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఇంజనీర్ల పని వారిని చేయకుండా బి ఆర్ ఎస్ నేతలు డిజైన్ చేయడం, పనులల్లో పూర్తిగా కోట్లు దోచుకోవడం చేసుకోవడంతో పెద్ద ఇబ్బంది వచ్చి పడిందని డిప్యూటీ సీఎం అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని ఎన్నికల ముందు టిఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని టిఆర్ఎస్ నేతల పాలన కాలం 2023 మార్చి తో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల డిమాండ్ అధికంగా వచ్చిందని అయినా ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేసి ప్రజలకు సేవ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ విజయం సాధించిన లైన్మెన్ నుంచి సిఎండి వరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు పథకానికి ఇప్పటివరకు 16 వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని, రాష్ట్రంలో 50 వేల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పక్షాన ప్రతి సంవత్సరం 13,992 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ ఈ రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వం అభివృద్ధిని ఆగనివ్వం అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు లేకుండా, ఆదాయం లేకుండా ఇబ్బంది పడొద్దు అనేదే ప్రజా ప్రభుత్వ ఆలోచన అన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారి ప్రతి రూపాయిని దోచుకున్నారు, కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు, జీవన ప్రమాణాలు పెరగలేదు అందుకే రాష్ట్ర ప్రజలు 2023లో పరిస్థితిని అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ప్రజల పక్షాన కాదు పాలకుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, కానీ మేము ప్రతిరోజు 18 గంటల పాటు ప్రజల కోసమే పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద 13,600 కోట్లు జమ చేశాం, నిన్న హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ నుంచి రైతాంగానికి 1.49 కోట్లు 39 వేల ఎకరాల రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమచేశామని తెలిపారు. మొత్తం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో 3.50 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నామని,ఇది న భూతో న భవిష్యత్తు.. ఇన్ని వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని ధైర్యంగా చెప్పడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. కేవలం భూమి ఉన్న రైతులకే కాదు భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కోటి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ పెద్ద ఎత్తున జరుగుతుందని, సన్న బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ నేతలు పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇల్లు 22,500 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, మరో 30 వేలు ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నాయని అన్నారు. ఉద్యోగాలు రాని యువత కోసం ఎనిమిది వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం తీసుకు వచ్చామని అన్నారు. 10 సంవత్సరాలు టీఆర్ఎస్ నేతలు డ్వాక్రా సంఘ సభ్యుల గురించి మర్చిపోయారని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇస్తామని అన్నారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ఎవరి అంచనాలకు అందని రీతిలో మొదటి దశలో 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి 11,500 కోట్లు మంజూరు చేసామన్నారు. సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థుల కోసం 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకొని వచ్చామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సైబర్ నేరాలు
# ఘననీయంగా తగ్గుతున్నాయి


**రాష్ట్ర డీజీపీ జితేందర్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్ (జూన్ 17) : తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాలుగణనీయంగా తగ్గుతున్నాయని ఇతర రాష్ట్రాలతోపోలిస్తే మన రాష్ట్రంలో నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణ, సైబర్ నేరాల నియంత్రణ, నకిలీ విత్తనాల కట్టడి, నార్కోటిక్స్ నియంత్రణ వంటి అంశాలపై సమీక్ష చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ మంగళవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, నార్కోటిక్స్ నియంత్రణలో తెలంగాణకు దేశంలో అగ్రస్థానమని గంజాయి ఉత్పత్తి తెలంగాణలో జరగడం లేదని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రం మీదుగా గంజాయి. తరలింపు జరుగుతోందని దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. నకిలీ విత్తనాల కట్టడికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టిందని, వికారాబాద్ జిల్లాలో 60 ప్రమాదాల పాయింట్లను గుర్తించినట్లు డీజీపీ పేర్కొన్నారు. ప్రజలు 100 డయలు సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీ సత్యనారాయణ, డిఐజీ తప్సిర్ ఇక్బాల్,ఎస్పీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తెలంగాణ టెట్ ఎగ్జామ్స్..

- ఈ నెల 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్
- 9 రోజుల పాటు 16 సెషన్లలో పరీక్షలు
- 15 జిల్లాల్లో 66 కేంద్రాల ఏర్పాటు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి టెట్ పరీక్షలు ప్రారంభమై.. జూన్ 30వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు రెండు షిఫ్టులలో ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించబడతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు జరగనుండగా.. రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 2:00 నుంచి 4:30 గంటల వరకు కొనసాగనుంది. సుమారు తొమ్మిది రోజుల పాటు 16 సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. 15 జిల్లాల్లో 66 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, మహబూబ్నగర్, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే, ఈ పరీక్షలకు 1, 83, 653 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు.

అభ్యర్థులకు సూచనలు: టెట్ పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్ టికెట్లు అధికారిక వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలి.జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్సైట్ను సంప్రదించండి. పరీక్షలు రాసే అభ్యర్థులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవాలి.స్మార్ట్‌వాచీలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు. హాల్ టికెట్స్ మీద ఒరిజినల్ కలర్ ఫోటోను మాత్రమే అతికించాలి. హాల్ టికెట్ తో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ లాంటివి వెంట తీసుకెళ్లండి.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
గాజుల రామారం సర్కిల్ - 26
ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.07/DB/EE/GJRM/CIRCLE-26/KPZ/GHMC/2025-26, తేది: 17-06-2025
పని పేరు: సిసి రోడ్ల నిర్మాణం. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 72.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 18-06-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 26-06-2025 మ॥ 3.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్ - 26, GHMC, సెల్: 9849906776. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, GHMC
DIPR.RO.No.3719-PP/CL/Advt/1/2025-25, Dt: 17-06-2025

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రెండు తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎండా కాలంలో వర్షాలు దంచికొట్టాయి. ముఖ్యంగా మే నెలలో అయితే ఎండలకు బదులు వానలు కురిసాయి. ఇప్పుడు వర్షా కాలం ప్రారంభమైన వర్షాలు కొట్టడం లేదు. దీంతో ఏపీ, తెలంగాణ రైతులు వరుణ దేవుడి వైపు చూస్తున్నారు. రెండు వారాల క్రితం రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీ అయిపోగా.. ప్రస్తుతం ఏం పనులు లేక ఖాళీగా ఉన్న పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది.

**రేవు, ఎల్లుండి ఈ జిల్లాల్లో భారీ వర్షం :** తెలంగాణకు ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ ఒడిశా వద్ద ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాలు పడనున్నట్టు తెలిపింది. ఇవాళ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీయనున్నట్టు వివరించింది. రేవు భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలో వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. రేవు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ 19న ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది.

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్.. :** జూన్ 20న వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్గిరి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జూన్ 21న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసినట్లు వాతావరణ శాఖ తెలిపింది.

**పిడుగులు పడే ఛాన్స్ :** ఇదిలా ఉండగా గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, రంగారెడ్డి, మహబూబ్నగర్, నిర్మల్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. పొలాల వద్ద ఉన్నప్పుడు చెట్ల కింద నిలబడొద్దని సూచిస్తున్నారు. చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రాబోయే ఈ రెండు రోజులు అత్యవసరం అయితే తప్ప పొలాల వద్దకు రైతులు వెళ్లొద్దని అధికారులు సూచించారు.

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in
LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS
The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **23 JUNE 2025 between 11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.
E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)
ACHAMPET - 24660002502009 25660000114582 | ARMOOR - 24660002073774 24660002111104 25660000127757 25660000142258 | BANSWADA - 24660002777440 25660000122326 25660000207537 | BHUPALPALLY - 24660002105506 24660002123822 24660002782940 | BODHAN - 24660002087268 24660002124730 24660002380486 | CHITYALA - 24660002107713 | CHOUTUPPAL - 24660002084744 | GADWAL - 24660002124850 | GAJWEL - 24660002115717 | GHANPUR - 24660002041925 24660002113551 24660002116935 24660002342909 | HANAMKONDA - WARANGAL - 24660002050828 24660002062925 24660002130638 24660002282411 24660002456834 24660002615216 25660000012874 25660000102615 25660000102865 25660000132177 25660000160574 25660000160604 25660000188051 25660000196905 25660000217768 25660000222018 25660000229255 | HUSNABAD - 24660002113421 24660002125738 | HUZURABAD - 24660002050708 24660002069583 24660002269026 24660002588175 25660000096684 25660000105019 25660000112165 25660000115480 25660000124593 25660000143706 25660000171123 25660000177742 25660000195177 25660000199230 25660000212957 | HYDERABAD- BANJARA HILLS - 25660000207267 | JAGTIAL - 24660002073544 24660002158785 24660002337049 25660000069055 25660000106247 25660000154835 25660000165405 25660000168619 | JOGIPET - 24660002038922 24660002083275 | KAMAREDDY - 24660002103050 25660000160524 | KARIMNAGAR - 24660002128583 | KHAMMAM - 24660002049291 24660002143994 25660000169467 25660000197814 | KODAD - 24660002087638 | KONDAMALLEPALLI - 24660002078725 25660000115950 | KORUTLA - 24660002135699 25660000181574 | KOTHAGUDEM - 25660000153537 25660000164596 25660000218026 | MADHIRA - 24660002117604 | MAHABUBABAD - 24660002082987 24660002136087 25660000220212 | MANTHANI - 24660002056087 25660000081972 25660000099578 25660000122226 25660000157090 25660000175075 25660000262402 | MEHBOOBNAGAR - 24660002679084 | MIRIYALGUDA - 24660002421631 25660000082400 25660000099938 25660000167771 25660000214924 25660000219705 25660000261554 | MOTHKUR - 25660000093829 25660000138736 | NAGARKURNOOL - 24660002077817 24660002094374 24660002095493 24660002181741 24660002393942 24660002727245 | NALGONDA - 24660002076799 24660002278769 24660002706645 | NARAYANAPET - 25660000130171 | NARAYANKHED - 24660002061587 24660002112173 24660002126986 24660002482934 24660002536274 25660000087491 25660000102545 25660000152349 25660000205881 | NARSAMPET - 24660002080621 24660002108011 24660002117224 24660002202954 25660000116248 | PARKAL - 24660001682805 24660002007441 24660002058774 24660002070430 24660002077537 24660002087698 24660002132854 24660002133073 24660002134911 24660002203622 24660002203722 24660002313944 24660002363239 24660002716616 25660000087231 25660000087411 25660000092161 25660000104011 25660000110849 25660000115520 25660000118765 25660000131179 25660000153827 25660000157200 25660000207927 25660000210031 | PEDDAPALLE - 24660002078255 | RAMAYAMPET - 24660002098927 | SANGAREDDY - 24660002087918 | SHADNAGAR - 24660002059392 24660002162267 24660002663824 25660000086103 25660000162730 25660000181634 | SIDDIPET - 24660002064122 24660002095543 24660002147426 25660000093669 | SURYAPET - 24660002122484 24660002726337 25660000016786 | THALLADA - 25660000135772 | THORRUR - 24660002080611 24660002115217 24660002127814 25660000159406 | VEMULAWADA - 24660002106674 24660002113831 24660002122814 24660002128363 24660002130458 24660002404694 25660000083438 25660000099048 25660000115210 25660000123765 25660000154285 25660000202046 25660000213315 25660000216930 | WANAPARTHY - 25660000157190 25660000165725 | WARANGAL - HANAMKONDA - 24660002052974 25660000107865 | YADADRI-BHONGIR - 24660002101134 |
Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

# బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత కాంగ్రెస్, బీజేపీలదే

- బీసీ రిజర్వేషన్లపై సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి
- బీసీలను బలిపశువులను చేయాలని చూసే రాజకీయ పార్టీల భరతం పడతాం
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై 18 నెలలు ఆగిన రాష్ట్ర ప్రభుత్వం, 18 రోజులు ఆగలేరా ?
- బీసీలను మోసం చేయాలని చూస్తే బీజేపీ, కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం
- బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటాం
- బీసీ రిజర్వేషన్లపై త్వరలోనే పెరేడ్ గ్రౌండ్‌లో లక్ష లాది మందితో బీసీల సింహ గర్జన సభ నిర్వహిస్తాం
- బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నేతల డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు హామీ ఇచ్చిన ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యతను కాంగ్రెస్, బిజెపి పార్టీలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి నేతలు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని బీసీ సంఘాల నేతలు నేడు తీవ్రంగా హెచ్చరించారు. నేడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ల పెంపు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ సంఘాల మరియు బీసీ మేధావుల అత్యవసర రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమాజానికి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షత వహించగా జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ పూర్వ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు, శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జస్టిస్ వంగాల ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసి చేతులు దులువుపోకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అందుకు కాంగ్రెస్కు బీసీలంతా అండగా ఉంటారని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం కూడా కులగణపై చిత్తశుద్ధి ఉంటే కులగనకంటే ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అడగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం అడగడం లేదని చేయాల్సిన బాధ్యత ఉన్న బిజెపి ప్రభుత్వం చేయడం లేదని, అడగాల్సిన వారు అడగాలన్న చేయాల్సిన వాళ్లు చేయాలన్న బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు ఢిల్లీలో చేసిన ధర్నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారని కానీ అఖిలపక్షంతో ఈరోజు వరకు ఢిల్లీకి వెళ్లి ప్రధాని కలవకపోవడం చాలా బాధాకరమన్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఎవరి మాటను వినకుండా తక్షణమే ప్రధానమంత్రి సమయం కోరి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాల్సిన కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం లోని కేంద్ర మంత్రి అయిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేల కృషి చేయకుండా హైదరాబాదులో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు బీసీల ఓట్లతో గెలిచి బీసీల ప్రయోజనాలకు పాటుపడని రాజకీయ పార్టీలను నాయకులను వచ్చే ఎన్నికల్లో చిత్తూ చిత్తుగా ఓడిస్తామని వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల పెంపుపై వెనక్కు తగ్గే ప్రసక్తి లేదని రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేదంటే అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు రెండు రోజుల్లోనే బీసీ సంఘాలు మేధావులు న్యాయాన్ని పనులు అందరితో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు మాట్లాడుతూ తమిళనాడు తరాలు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ బీసీ రిజర్వేషన్ల బిల్లును చేర్చి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలోని కొంతమంది చెబుతున్నట్టుగా బీసీ రిజర్వేషన్ల పెంపు జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని జీవో విడుదల చేయడం వల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఈ జీవోలు భవిష్యత్తులో న్యాయస్థానాల్లో నిలువని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాలు మేధావుల తో తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్ల పెంపుపై ముందుకు సాగాలని ఆయన కోరారు. శాసనసభ మాజీ స్పీకర్ ప్రస్తా శాసనమండలి టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ పార్టీలు అయినా బీసీలకు అన్యాయం చేయాలని తలపెడితే కచ్చితంగా బీసీలంతా పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున పోరాటానికి ఆయన కోరారు. అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి అఖిలపక్షంతో వెళితే అందులో టిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా పాల్గొంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచే విషయంలో ప్రభుత్వానికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు బీసీలు ఇప్పటికైనా ఒకటి కావాలని లేకుంటే బీసీలకు భవిష్యత్తు లేదని సిరికొండ తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి నిర్వహణ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ నేతలు ఉప్పరి శేఖర్ సగర, దీటి మల్లయ్య, ప్రొఫెసర్ నరేందర్, సీనియర్ జర్నలిస్ట్ అశోక్ కుమార్, కోలా జనార్ధన్, దాసోజు లలిత, బి మని మంజరి, గొడుగు మహేష్ యాదవ్, జాజుల లింగం గౌడ్, కిరణ్ కుమార్, కవుల జగన్నాథం, కోల శ్రీనివాస్, ఎకట్టే విజయ్ కుమార్ గౌడ్, సమతా యాదవ్, సంధ్య, గౌతమి, హరినాథ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జి 7 లక్ష్యాలు .....?

ప్రపంచంలో అత్యధిక అభివృద్ధి చెందిన దేశాల మద్దతుతో ఏర్పడిన జీ7 సమితి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, రాజకీయ భద్రత, వాతావరణ పరిరక్షణ వంటి అనేక రంగాల్లో కీలక మార్గదర్శకత్వం వహిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలందరి సహకారంతో సాగే ఈ వేదిక, యుద్ధాలు, సంక్షోభాలు, ఆర్థిక అస్థిరతలు వంటి సవాళ్లకు సంయుక్తంగా పరిష్కారం సూచించే వేదికగా నిలుస్తోంది.

జీ7 సదస్సు ఉద్భవం 1970లలో ప్రపంచాన్ని కుదిపేసిన చమురు సంక్షోభం అనంతరం జరిగింది. ఆ సంక్షోభం నేపథ్యంలో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా దేశాలు కలిసి 1975లో ఒక వేదికను ఏర్పరచాయి. తర్వాతి ఏడాది కెనడా చేరడం ద్వారా ఈ వేదిక "జీ7"గా మారింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ దేశాలు కలిపి సుమారు 45 శాతం వృద్ధి శక్తిని కలిగి ఉండడం వల్ల, వాటి నిర్ణయాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావం చూపే స్థాయిలో ఉంటాయి. ఈ వేదిక చట్టపరమైన అధికారం లేకపోయినా,దీని లక్ష్యం ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల చుట్టూ తిరుగుతుంది.

జీ7 సదస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచ స్థాయి సమస్యలపై అభివృద్ధి చెందిన దేశాలు కలిసి నిర్ణయాలు తీసుకోవడమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడం, వాతావరణ మార్పులకు ప్రతిస్పందన ఇవ్వడం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అంతర్జాతీయ భద్రత, ఆహార మరియు ఇంధన లోపాలను అధిగమించడం, ఆర్థిక సంక్షోభాలకు మార్గాలు చూపించడం వంటి అంశాలపై ఈ సదస్సు లో చర్చ జరుగుతుంది. అభివృద్ధి చెందిన దేశాలు తమ అనుభవాన్ని పంచుకుంటూ మిగిలిన దేశాలకు మార్గదర్శకంగా మారాలన్న సంకల్పంతో ఈ సదస్సుకు ప్రాధాన్యత పెరిగింది. ముఖ్యంగా పునరుత్పత్తి శక్తుల వినియోగం, సంఖ్యానుసారంగా సాంకేతికత అందుబాటులోకి తీసుకురావడం, మహిళలకు సామర్థ్యాన్ని కలిగించడం, ఆరోగ్య పరిరక్షణలో పరస్పర సహకారం వంటి అంశాలు ఇటీవలి సమావేశాల్లో ముఖ్యంగా చర్చకు వచ్చాయి.

ఈ లక్ష్యాలను సాధించడంలో అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు అనేకం ఉన్నాయి. మొదటిది, సభ్యదేశాల మధ్య ఉండే వ్యక్తిగత ప్రయోజనాల భేదాలు. అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ వంటి దేశాల భిన్న దూరదృష్టులు ఒకే దిశగా లేకపోవడం వల్ల అనేక నిర్ణయాలు అమలులోకి రాకుండా నిలుస్తున్నాయి. రెండవది, అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను గుర్తించడంలో ఉన్న లోపం. ప్రపంచ పేద దేశాల సమస్యలను అనుసంధానించకుండా తీసుకునే నిర్ణయాలు వారికి అన్వయించకపోవడం వల్ల విమర్శలు ఎదురవుతున్నాయి. మూడవది, వాతావరణ మార్పులపై తీసుకోవాల్సిన చర్యల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం తగిన స్థాయిలో అందకపోవడం. పర్యావరణ పరిరక్షణ కోసం ఇవ్వాల్సిన నిధులు కేవలం హామీలుగా మిగిలిపోతూ, వాస్తవికంగా అందడం జరగకపోవడం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.

మరొక ప్రధాన సవాలు,సాంకేతిక ప్రపంచంలో డేటా భద్రత. సమాచార మాధ్యమాల వృద్ధి, వాణిజ్య లావాదేవీల సంఖ్య పెరగడం వల్ల డేటా చోరీలు, మాయ వార్తలు వంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీనిపై సమన్వితంగా చర్యలు తీసుకోకపోతే ఇది భవిష్యత్‌కు పెద్ద ముప్పుగా మారుతుంది. ఆరోగ్య రంగంలో కూడా కోవిడ్ అనే మహమ్మారి తర్వాత, వ్యాధి నివారణ మార్గాలు, మందుల పంపిణీ, ఆరోగ్య సంరక్షణలో సవాళ్లను ఎదుర్కొనడంలో ఈ సదస్సు ఇంకా సమర్థవంతమైన మార్గాలను రూపొందించాల్సిన అవసరం ఉంది.

వీటిని అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, జీ7 సదస్సుకు ఉన్న ఆశయాలు గొప్పవే అయినప్పటికీ, వాటి అమలులో అనేక అవరోధాలు, విభిన్న దృక్పథాలు, నూతన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నైతిక ఆధారంగా మార్గనిర్దేశక బలంగా నిలవాలంటే , ఈ సదస్సులో పాల్గొంటున్న దేశాలు పరస్పర సంఘటనతో, మిగతా దేశాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన కార్యాచరణలు తీసుకోవాలి. అంతేకాక, చర్యలపై నమ్మకం కలిగించే విధంగా ఆచరణ చేయడం ద్వారా మాత్రమే ఈ లక్ష్యాలు సాకారమవుతాయి.

భారతదేశం, జీ7 సదస్సుకు సభ్యదేశం కాకపోయినప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా ఆహ్వానిత దేశంగా పాల్గొంటూ వస్తోంది. జీ7 సదస్సు ప్రపంచ ప్రముఖ అభివృద్ధి చెందిన దేశాల మధ్య సంభాషణలకు వేదికగా నిలుస్తూ, ప్రపంచ ఆర్థిక మరియు రాజకీయ మార్గదర్శకతను నిర్ధారించే ప్రయత్నంలో ఉంది. ఈ నేపథ్యంలో భారతదేశాన్ని కూడా పలు సందర్భాల్లో ఈ సమావేశాలకు ఆహ్వానించడం జరుగుతోంది. ముఖ్యంగా ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న దేశాల్లో ఒకటిగా భారతదేశం పేరు తెచ్చుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థల పరంగా ప్రభావాన్ని చూపించడం ద్వారా ఈ వేదికపై మనదేశం స్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంది.

2019లో ఫ్రాన్స్‌లో జరిగిన బియారిట్జ్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆయన వాతావరణ మార్పులు, నీటి వనరుల పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై భారతదేశ దృక్పథాన్ని వివరించారు. తర్వాతి సంవత్సరాల్లోనూ, 2021లో బ్రిటన్ ఆతిథ్యమిచ్చిన కార్న్వాల్ సదస్సులో, భారతదేశం కోవిడ్-19 మహమ్మారి తర్వాతి దశలో ఆరోగ్య సేవల మార్గదర్శకత, వాణిజ్యం మరియు ఆర్థిక పరిరక్షణ అంశాల్లో కీలకంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చింది. 2022లో జర్మనీ ఆధ్వర్యంలో జరిగిన జీ7 సదస్సులోనూ ప్రధాని మోదీ పాల్గొని, "ప్రపంచం కోసం ఒక భవిష్యత్తు" అనే నినాదంతో జాతీయ అభివృద్ధి మాదిరిగా గ్లోబల్ అభివృద్ధిని ప్రోత్సహించాలన్న దృక్పథాన్ని వెల్లడించారు. ఆయన పునరుత్పత్తి శక్తులపై భారత్ చేస్తున్న ప్రయోగాలు, డిజిటల్ వేదికల ద్వారా ప్రభుత్వ సేవల అందుబాటులో తీసుకువచ్చిన మార్పులను ఈ వేదికపై తెలియజేశారు. తాజాగా 2025లో జరిగిన జీ7 సదస్సు కెనడా దేశం వేదికగా జరగగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానిత నాయకుడిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం, వాతావరణ మార్పులు, ఉగ్రవాద నిర్మూలన, ఆహార భద్రత, శాంతి స్థాపన వంటి అంశాలపై భారతదేశం విశదమైన దృక్పథాన్ని వెల్లడించింది. మోదీ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాల అభిప్రాయాలను గౌరవించడం, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. అంతేగాక, భారత్ 'వసుధైవ కుటుంబకం' అనే ఆధ్యాత్మిక భావనను ప్రపంచ శ్రేయస్సు కోసం మార్గదర్శకంగా నిలబెట్టాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు.

మొత్తంగా చూస్తే, భారతదేశం జీ7 సదస్సులో భాగస్వామ్యంగా కీలకంగా వ్యవహరిస్తోంది. ప్రాథమికంగా ఆహ్వానిత దేశంగా ప్రారంభమైనా, కాలక్రమంలో తన ప్రగతిశీల ఆలోచనలు, ఆచరణాత్మక విధానాలు, ప్రపంచ సమస్యలపై సమగ్ర దృక్పథంతో ప్రపంచ ప్రముఖ దేశాల మధ్య విశ్వాసాన్ని సంపాదించుకుంది. భారతదేశం ఇప్పటి వరకు ఈ వేదికను సామూహిక సహకారానికి, అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య బంధాన్ని బలపరిచే వేదికగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

2015 తర్వాత మోదీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి. జీ7 సదస్సు కోసం ప్రధాని కెనడా వెళ్లారు.ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానంపై మోడి వెళ్ళారు. ఈ సదస్సులో ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంపై ప్రధాని చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. చర్చల ద్వారా ప్రస్తుత వివాదానికి పరిష్కారం చూపాలని మోదీ కోరనున్నట్లు సమాచారం. అంతేకాదు ఇటీవలే పాక్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ప్రపంచ నాయకులతో ప్రధాని చర్చించనున్నట్లు తెలిసింది. మొత్తంగా చూస్తే, ప్రధాని మోదీ తాజా కెనడా పర్యటన జీ7 సదస్సు సందర్భంలో భారతదేశానికి గౌరవాన్ని, అంతర్జాతీయ వేదికపై ప్రత్యేక స్థానాన్ని తీసుకురాబోతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గళమెత్తే నాయకుడిగా మోదీ గారు నిలిచారు. ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్ నిరంతరం పని చేస్తోందన్న సంకేతాన్ని ఈ పర్యటన ద్వారా ఇచ్చారు. "వసుధైక కుటుంబం" అనే భారతీయ భావనను ప్రపంచం ముందుంచుతూ, సమన్వయంతో కూడిన అభివృద్ధికి భారత్ చూపిస్తున్న మార్గం ప్రపంచానికి ఒక దిశానిర్దేశకంగా మారుతోంది.




# గద్దర్ అవార్డులు శుభసూచకం

■ గద్దర్ అవార్డులు - సినీ ప్రపంచానికి సాంస్కృతిక గౌరవం ■ తెలంగాణ చిత్రసీమకు నూతన శక్తి గద్దర్ పురస్కారాలు ■ పాపులారిటీ కాదే, ప్రాముఖ్యతకు గౌరవం ■ 'బలగం' నుంచి 'కాళోజీ' వరకు - మట్టివాసనకు మేలు గుర్తింపు ■ అవార్డులు రావడంతో, గైర్హాజరుతో వివాదం రెచ్చిపోయింది

తేజస్వి
హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన గద్దర్ సినీ పురస్కారాలు రాష్ట్ర సినీ పరిశ్రమకు గౌరవాన్ని అందించేందుకు తీసుకున్న వినూత్నమైన ముందడుగు. ఈ పురస్కారాలు కేవలం వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే సినీ కృషికి గుర్తింపునివ్వడమే లక్ష్యంగా ప్రారంభించబడ్డాయి. గద్దర్ గారు ప్రజల గుండెల్లో స్థానం పొందిన విప్లవకవి, కళాకారుడు. ఆయన పేరును పురస్కారాలకు పెట్టడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రజల మనసుల్లో ఒక సాంస్కృతిక చైతన్యం నింపాలని సంకల్పించింది.

ఈ పురస్కారాల ప్రత్యేకత ఏమిటంటే, ఇవి సినీ రంగంలో కేవలం పాపులారిటీ ఆధారంగా కాకుండా, సమాజంపై ప్రభావం చూపిన కృషిని గుర్తించడం. సినిమా ఒక సామూహిక కళ. ఇది ప్రజల జీవనశైలిని, వారి భావోద్వేగాలను, ఆచారాలను ప్రతిబింబిస్తుంది. గద్దర్ పురస్కారాలు అలాంటి సమాజాన్ని ప్రతినిధించగలిగిన చిత్రాలను, వాటికి పని చేసిన కళాకారులను గౌరవించడం ద్వారా, తెలంగాణ సినిమా రంగానికి ఒక నూతన దిశ చూపుతున్నాయి.

ప్రధానంగా ఈ అవార్డులు అందుకున్న చిత్రాలలో 'బలగం', 'రజాకార్', 'కాళోజీ' వంటి సినిమాలు ఉన్నాయి. ఈ చిత్రాలు తెలంగాణ భూమి, భాష, బతుకు, బాధలు, పోరాటాలను అత్యంత సహజంగా ప్రతిబింబించాయి. బలగం సినిమా గ్రామీణ జీవితానికి అద్దం పట్టగా, రజాకార్ తెలంగాణ చరిత్రలోని ఒక విషాద క్షణాన్ని తెరపై చూపించింది. కాళోజీ చిత్రం ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జీవితాన్ని చూపిస్తూ ప్రజల హక్కులకు నిలువెత్తు అద్దంగా నిలిచింది. ఈ చిత్రాలన్నీ తెలంగాణ సాంస్కృతిక శక్తిని ప్రపంచానికి చూపించాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత, స్థానిక సంస్కృతి, భాష, సంప్రదాయాలను ప్రతినిధించగలిగిన చిత్రాలకు ప్రాధాన్యం పెరిగింది. కానీ, ఈ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ స్థాయిలో కొంత వెలితి ఉండేది. గద్దర్ పురస్కారాల ద్వారా ఆ లోటును తీర్చే ప్రయత్నం జరిగింది. ఇవి కేవలం సత్కార కార్యక్రమాలుగా కాకుండా, తెలంగాణ చిత్రసీమకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

ఈ అవార్డులు కళాకారులకు ఒక గౌరవమే కాదు, ఓ బాధ్యతను కూడా కలిగిస్తున్నాయి. రాష్ట్ర సంస్కృతిని సుస్పష్టంగా వెళ్ళగొట్టగల సినిమాలు రూపొందించాలన్న సంకల్పానికి ఈ పురస్కారాలు బలాన్నిస్తున్నాయి. ప్రతి కళాకారుడూ తన కళ ద్వారా సమాజానికి ఏదైనా సానుకూలమైన మార్పు తీసుకురావాలన్న తపనకు ఈ అవార్డులు ప్రేరణగా నిలుస్తున్నాయి.

తెలంగాణ చరిత్రలో గంభీరమైన సంఘటనలు, ఉద్యమాలు, కవిత్వం, సంగీతం వంటి అంశాలను ఆధారంగా చేసుకుని రూపొందించే చిత్రాలకు ఈ అవార్డుల ద్వారా గుర్తింపు దక్కుతుంది. ఇది రాష్ట్ర చరిత్రను భవిష్యత్తు తరాలకు చేర్చే మార్గంగా నిలుస్తుంది. తెలంగాణ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహించే చిత్రాలు నిర్మించేందుకు యువ దర్శకులు, రచయితలు, నిర్మాతలు మరింత ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు.

అయితే ఈ పురస్కారాల ప్రదానోత్సవానికి కొంతమంది ప్రముఖ కళాకారులు హాజరుకాకపోవడం తీవ్ర నిరాశను కలిగించిన అంశం. ప్రభుత్వం ఎంతో గౌరవంతో ఆహ్వానించినా, ఈ గౌరవాన్ని నిర్లక్ష్యం చేయడం ఒక అసభ్యకరమైన ప్రకటనగా పరిగణించబడింది. ఇది గద్దర్ గారి సాంస్కృతిక ప్రస్థానాన్ని, ప్రభుత్వ సంకల్పాన్ని తక్కువచేసే చర్యగా భావించబడింది. కళాకారులు తమ బిజీ షెడ్యూల్ కారణంగా హాజరుకాలేకపోయి ఉంటారు కానీ, కనీసం వారి అభిప్రాయాలను తెలియజేయకపోవడం గౌరవాన్ని దెబ్బతీసింది. ఈ కార్యక్రమానికి హాజరై అవార్డును స్వీకరించడం ద్వారా వారు తమ అభిమానం, కృతజ్ఞతను ప్రకటించి ఉండేవారు. ఈ తీరుపై సినీ వర్గాల నుంచే కాదు, సామాన్య ప్రేక్షకుల నుంచీ విమర్శలు వినిపించాయి.

అవార్డులు అందుకున్న సినీ ప్రముఖులు తమకు వచ్చిన గౌరవాన్ని ఎంతో గౌరవంగా స్వీకరించారు. గద్దర్ పేరుతో అవార్డు అందుకోవడం ఒక మహత్తరమైన గౌరవంగా భావించి, సినిమాకు తమకున్న ప్రేమను మరింత బలపరిచారు. వారి మాటల్లోనే ఈ అవార్డు వారి జీవితాల్లో ఒక మైలురాయిగా నిలిచింది.

తెలంగాణ సినిమాను ప్రపంచస్థాయికి చేర్చాలన్న ప్రభుత్వం లక్ష్యం. హైదరాబాద్ వంటి నగరాన్ని సినిమాపై ఆధారిత పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తూ, గద్దర్ అవార్డుల ద్వారా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తోంది. దీనివల్ల విదేశాల నుంచి కూడా మన రాష్ట్ర సినిమాపై ఆసక్తి పెరుగుతోంది.

ఈ పురస్కారాల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. అనేక విభాగాల్లో %-% నటన, దర్శకత్వం, నేపథ్య సంగీతం, రచన, చిత్రీకరణ, సంపాదన, కళా దర్శకత్వం మొదలైన వాటిలో ప్రతిభ కనబరిచినవారిని గుర్తించి గౌరవించడం జరిగింది. ఇది కొత్త ప్రతిభావంతులను వెలికితీయడానికి, వారికి మద్దతుగా నిలిచే ప్రయత్నానికి రూపం.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా సినీ పరిశ్రమకు ఆర్థికంగా కాకపోయినా, మానసికంగా, సాంస్కృతికంగా ఎంతో మద్దతు లభిస్తోంది. ఇది సినిమాను ఒక సామాజిక సాధనంగా ఉపయోగించాలన్న దృక్పథానికి నిలువెత్తు ఉదాహరణ.

తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన గద్దర్ సినీ పురస్కారాలు రాష్ట్ర సినిమా పరిశ్రమకు ఒక కొత్త శక్తిని, దిశను అందిస్తున్నాయి. ఇవి కేవలం ప్రతిభను గౌరవించే అవార్డులే కాదు, తెలంగాణ చరిత్రను, సంస్కృతిని ప్రతినిధించగలిగే సినిమాలకు దారి చూపే ఆధారంగా మారాయి. 'బలగం', 'రజాకార్', 'కాళోజీ' వంటి చిత్రాలు ఈ పురస్కారాల ద్వారా గౌరవింపబడటంతో, రాష్ట్రం తమ సాంస్కృతిక బలాన్ని ప్రపంచానికి చాటుతోంది. గద్దర్ గారి పేరుతో రాష్ట్రం కళ, సాంస్కృతిక వారసత్వాన్ని నెమరేసుకుంటూ, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే ఈ ప్రయత్నం కొనసాగాలని ఆశిద్దాం. ఈ పురస్కారాల ద్వారా తెలంగాణ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పెరిగి, స్థానిక అంశాలను గౌరవించే సినిమాల శ్రేణి పెరిగాలని ఆశిద్దాం. ఈ కార్యక్రమానికి హాజరుకాని కళాకారులు కూడా భవిష్యత్తులో తమ బాధ్యతను గుర్తించి, ప్రభుత్వ గౌరవాన్ని సముచితంగా నిలబెట్టే విధంగా ప్రవర్తిస్తారని ఆశిద్దాం.

అందులోనూ టాలివుడ్ కి ,కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య అల్లు అర్జున్ ,అలాగే నాగార్జున విషయాల్లో దూరం పెరిగిన విషయం స్పష్టంగా తెలిసిపోయింది. ఈ సందర్భంలో కొంత సినిమాకి సమగౌరవం ఇస్తూ ఈ పురస్కారాలు ప్రకటించడం అభినందనీయం.కానీ ఆ గౌరవాన్ని గుర్తించకుండా ఉంటె మాత్రం మళ్ళీ ప్రభుత్వం దానికి తగ్గట్టు ప్రతిస్పందిస్తుంది అన్నది కూడా గుర్తుంచుకోవాల్సిన విషయమే!

# సాధారణ పౌరులను నేరస్తులుగా మారుస్తున్నదేమిటి!?

■ జీవిత భాగస్వాముల హత్యలు.. వాస్తవాలు! ■ ఇష్టం లేని పెళ్లిళ్ల కారణంగానే హత్యలు!
■ పెళ్లి, విడాకుల్లో అనేక సంక్లిష్టతలు.. అందుకే జీవితభాగస్వాముల హత్యలు
■ విడిపోయే అవకాశం ఉన్నప్పుడు.. హత్యలు ఎందుకు?

ఫిరోజ్ ఖాన్,
9640466464

మేఘాలయ 'హనీమూన్ మర్డర్' కేసు ఇటీవల సంచలనం సృష్టించింది. ఇండోర్ కు చెందిన సోనమ్, రఘువంశీల వివాహం జరగ్గా.. ఆ పెండ్లి ఇష్టం లేకపోవడంతో ప్రియుడితో కలిసి సోనమ్ భర్తను హత్య చేసేందుకు సుపారీ ఇచ్చినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మీరట్‌లో సౌరభ్ రాజ్‌పుత్ అనే వ్యక్తిని అతని భార్య ముస్కాన్ రాస్తోగి, ఆమె ప్రియుడు సహిల్ శుక్లా హత్య చేసి, శవాన్ని సిమెంట్ డ్రమ్‌లో దాచారు. కర్ణాటకలో ఒక మాజీ డీజీపీని ఆమె భార్య కత్తితో పొడిచి హత్య చేసింది. యూపీ, ఢిల్లీ, బిహార్ ఇలా చాలా రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఘటనలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి. భార్యలను హత్య చేస్తున్న ఘటనలు దేశంలో నిత్యకృత్యంగానే మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో జీవితభాగస్వాముల మధ్య హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. అయితే ఇందులో 95 శాతానికి పైగా కేసుల్లో ఎవరికీ క్రిమినల్ రికార్డులు లేవు. 'పెళ్లి-విడాకులు' అనే రెండు అంశాలపై సామాజికంగా వస్తున్న ఒత్తిళ్లు సామాన్య పౌరులను సైతం నేరస్తులుగా మారుస్తున్నాయి. చిన్న సొల్యూషన్ తో పరిష్కారమయ్యే సమస్యలు కూడా హత్యల వరకు దారితీస్తున్నాయి.

**ఆందోళనకరంగా జీవితభాగస్వాముల హత్యలు**

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం.. 2022లో భారతదేశంలో మొత్తం 28,522 హత్య కేసులు నమోదయ్యాయి, ఇందులో దాదాపు పది శాతానికి పైగా అంటే 2,821 కేసులు జీవిత భాగస్వామి లేదా భాగస్వామి ప్రోత్సాహంతోనే జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. 2022లో భార్యలు భర్తలను హత్య చేసిన, చేయించిన కేసులు 220కి పైగా నమోదయ్యాయి. అంటే ప్రతి 32 గంటలకు ఒక భర్త హత్యకు గురయ్యాడు. అదే సమయంలో భర్తలు భార్యలను హత్య చేసిన, చేయించిన కేసులు 270కి పైగా నమోదయ్యాయి. ఇందులో అదనపు కట్నం, వివాహేతర సంబంధాలు, ఇలా చాలా అంశాలు ఉన్నాయి. 2023, 2024 సంవత్సరాలకు సంబంధించిన డేటాను ఇప్పటికీ ఎన్సీఆర్బీ విడుదల చేయలేదు. అయితే 2023, 2024లో కూడా జీవితభాగస్వాముల హత్యలకు సంబంధించి కేసులు వేల సంఖ్యలోనే నమోదై ఉంటాయని ఒక అంచనా.

**ఇష్టం లేకున్నా వివాహబంధంలోకి..**

భారతదేశంలో 85 నుంచి 90 శాతం ఆరెంజ్డ్ మ్యారేజెస్ జరుగుతున్నాయి. అందులో అబ్బాయి, అమ్మాయిల సమ్మతి తీసుకోకుండానే ఒత్తిడితో చేసిన వివాహాలే అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భారత సమాజంలో వివాహ బంధం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య కంటే.. కుటుంబాల మధ్య ఒప్పందంగా భావిస్తారు. కులం,



మతం, ఆర్థిక స్థితి, సామాజిక స్థాయిని బట్టి జీవిత భాగస్వాములను ఎంపిక చేస్తారు. అయితే ఎక్కువ శాతం పెళ్లిళ్లలో జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ సంబంధిత వ్యక్తికి ఇవ్వరు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా కుటుంబంపై ఆధారపడి ఉండడంతో వారికి నిర్ణయం తీసుకునే ఫ్రీడమ్ తక్కువగా ఉంటున్నది. చాలా మంది తమ అభిప్రాయాన్ని చెప్పలేక.. కుటుంబ సభ్యుల ఒత్తిడికి లొంగి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. ఆ తర్వాత అందులో ఇమడలేక నిరాశ, ఒత్తిడి, ఒంటరితనానికి గురవుతున్నారు. తమ జీవితంపై నియంత్రణ కోల్పోయి ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. ముఖ్యంగా మహిళలు గృహ హింసకు గురవుతున్న సందర్భాలు అనేకం. విడాకులు తీసుకోవడం తీవ్ర కష్టతరం కావడం, సమాజం ఏముంటుందోననే భావించి.. ఆ వివాహ బంధం నుంచి బయటపడలేక ఆందోళనకు గురవుతున్నారు. ఆ వివాహ బంధం నుంచి ఎలాగైనా బయటపడాలనే ఆతృతతో కొన్ని సార్లు కఠిన నిర్ణయాలు తీసుకొని నేరస్తులుగా మిగిలిపోతున్నారు.

**విడాకుల ప్రక్రియలో సంక్లిష్టతలు**

భారతదేశంలో విడాకుల ప్రక్రియలో అనేక సంక్లిష్టతలు ఉన్నాయి. పెండ్లి లాగే విడాకులు కూడా ఒక సుదీర్ఘమైన, సంక్లిష్టమైన, ఖర్చుతో కూడుకున్న ప్రక్రియగా మారింది. ఇది విడిపోవాలనుకునే వారికి తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నది. అంతేకాకుండా విడాకులు తీసుకున్న మహిళలను సమాజం ఇప్పటికీ చిన్నచూపు చూస్తున్నది. విడాకుల తర్వాత మహిళలు ఒంటరితం, ఆర్థిక అస్థిరతను ఎదుర్కొంటున్నారు. మహిళలు విడాకులు ఇచ్చిన పురుషులను సైతం చాలా మంది చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా భరణం చెల్లించాల్సి వస్తుందనే కారణంతో భార్యలను పురుషులు హత్యలు చేస్తున్నారని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. 2022 డేటా ప్రకారం భారతదేశంలో విడాకుల రేటు ప్రతి వెయ్యి మందికి 0.01 (వెయ్యి మందికి ఒకరు) మాత్రమే. 2020లో ఇది 0.022 ఉండగా, 2021లో 0.077 మాత్రమే ఉన్నది. అయితే, ఇటీవలి సంవత్సరాల్లో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో విడాకుల రేటు మెల్లమెల్లగా పెరుగుతున్నది. అయితే ఇతర దేశాలతో పోల్చుకుంటే ఈ శాతం చాలా తక్కువ. అయితే ఒక నివేదిక ప్రకారం 2023 వరకు దేశంలో సుమారు ఏడు లక్షలకు పైగా విడాకుల కేసులు వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్నాయి. విడాకుల ప్రక్రియ సుదీర్ఘమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో.. ఈ జాప్యం వివాదాలను తీవ్రతరం చేసి హత్యల వరకు తీసుకెళ్తున్నదనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతున్నది.

**ఇలా చేస్తేనే మంచిది..**

దేశంలో జీవిత భాగస్వాముల హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. వీటి నివారణకు కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. సమాజంలో మార్పు వస్తేనే ఈ హత్యల నివారణ సాధ్యమవుతుంది. ఒత్తిడితో కూడిన వివాహాలు భారతదేశంలో చట్టవిరుద్ధం. అయినా ఇది దేశంలో అమలు కావడం లేదు. ఇద్దరి సమ్మతి ఉంటేనే పెళ్లి చేయాలి. అబ్బాయి, అమ్మాయిల నిర్ణయాలను వారికుటుంబ సభ్యులు గౌరవించాలి. తమ అభిప్రాయాలను చెప్పుకునే స్వేచ్ఛ వారికి ఇవ్వాలి. వైవాహిక సంఘర్షణలు, ఒత్తిడి, లేదా హింసాత్మక ధోరణులను నివారించడానికి జంటలకు మానసిక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. వివాహ బంధం నుంచి బయటకు వెళ్లిపోయినా.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా పథకాలను అమలు చేయాలి. పెళ్లి చేయడానికి అయ్యే ఖర్చును భారీగా తగ్గించాలి. రిజిస్టర్డ్ మ్యారేజెస్ ను ప్రోత్సహించాలి. అంతేకాకుండా వివాహ బంధంలో ఇమడలేమని భావిస్తే.. ఆ బంధం నుంచి బయటపడేలా విడాకుల ప్రక్రియను సైతం సులభతరం చేయాలి. ముఖ్యంగా మహిళల కోసం, లీగల్ ఎయిడ్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలి. ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కూడిన న్యాయ సహాయం అందించాలి. విడాకులను ఒక వైఫల్యంగా చూడడం కంటే.. ఒక వ్యక్తి స్వాతంత్ర్యం, ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన ఎంపికగా సమాజంలో ప్రచారం చేయాలి.




# వృద్ధిలో కనిపించని ఆర్థికం

ప్రస్తుత దేశం ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉంది, త్వరలో 3వ ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడమే లక్ష్యం అంటూ మనమందరం, పాలకులు చెప్తుంటారు. దేశంలో ఉన్న ప్రజల పరిస్థితిని బట్టి ఈ నిర్ణయం తీసుకుంటే బాగుంటుందేమో..!

ఇటీవల ప్రపంచంలోని అంతర్జాతీయ సంస్థలు ప్రకటించిన ర్యాంకులు చూస్తే మన దేశ వాస్తవ అభివృద్ధి పరిస్థితి ఏంటో అని కనిపిస్తోంది. ఐరాస ప్రకటించిన అభివృద్ధి అంశంలో మన దేశం 109వ స్థానంలో నిలిచింది.

ఇక మానవ అభివృద్ధి సూచిక లో 134వ స్థానం, ఆకలి సూచిలో 105వ స్థానం, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహార లోపంలో 111వ స్థానంలో ఉన్నాం. మిగతా అంశాల్లో కూడా సరాసరి గిట్లనే ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్ 5వ ఆర్థికవ్యవస్థగా మారితే దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం ఏంటి? అనేది అందరిలో కలుగుతున్న ప్రశ్న. దీనికి పాలకులు సమాధానం చెప్పాల్సిందే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ రోజు వరకు వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు పెంచి పంచుతున్నాం. కానీ ఎలాంటి పథకాలు ఇవ్వకుండా అభివృద్ధి చేద్దామనే మాట ఏ పాలకులు చెప్పలేకపోతున్నారు.

దేశంలోని నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, పేద మధ్య తరగతిపై భారం పడుతోంది. మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ఇలాంటి మూల స్తంభాల సమస్యలను అధిగమించాలి కదా..! దీనికి తోడు నిరుద్యోగం. ఈ విషయంలో మాత్రం ప్రపంచ దేశాలతో శరవేగంగా పోటీపడుతున్నామని చెప్పొచ్చు. దేశంలో నిరుద్యోగ సమస్య నుంచి తప్పించుకుని ఇతర దేశాలకు పోయే వాళ్ళ సంఖ్య ఎక్కువగానే ఉంది. మరోపక్క వలసల దేశంగా పేరు ఉంది. ఇలాంటి సమస్యలన్నీ వదిలేసి మూడో ఆర్థిక వ్యవస్థగా తయారు చేయాలనుకుంటే ఉపయోగమేమిటి? ఎవరికి లాభం?

3వ ఆర్థిక వ్యవస్థ సామాన్యుడిని పక్కనపెట్టి దేశంలోనే బడా వ్యక్తులు, సంస్థలు కోసమే అభివృద్ధి అని చెప్పుకోవాల్సి వస్తోంది. పరిశ్రమలు అభివృద్ధి జరిగితే ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తోందని పాలకులు చెప్తుంటారు. వాళ్లనే అభివృద్ధిగా గుర్తిస్తారు. అన్ని విధాలుగా భరోసా, సమస్యల నుంచి బయట పడేలా ధైర్యాన్ని ఇవ్వగలుగుతున్నారు. ఆర్థిక అభివృద్ధి అయినా దేశ అభివృద్ధి ఆయనా పారిశ్రామిక వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే మూలం కాదు కదా..!

దేశానికి అన్నం పెట్టే రైతుల గోస ఉన్నప్పటికీ ఏమి వినిపించినట్లు నటిస్తున్నారు. మోడీ లాంటి వ్యక్తులతో పాటు మరికొందరు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అటాచ్ చేసి వృద్ధి రేటులో పయనించేలా చేస్తామని తంత్రం మాటలు చెప్తున్నారు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలను కప్పేస్తున్నారు. పారిశ్రామిక వేత్తల కోసం ఆకాశాన్ని అంటించే బిల్డింగులు, కార్పొరేట్ సంస్థలు, విగ్రహాలు, రహదారులు నిర్మిస్తే పేదరికం తగ్గి.. మన దేశం 3వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిపోతుందా పాలకులు చెప్పాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పోటీ పక్కన పెడితే.. ట్రంప్ టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్నాయి.

3వ ఆర్థిక వ్యవస్థపై నినాదాలు తీసుకోవడం కాదు.. మంచి నిర్ణయాలు తీసుకోవాలి.. ప్రస్తుత పరిస్థితుల్లో పారిశ్రామిక, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు ఊబిలోకి పోకుండా మన ఆర్థిక వ్యవస్థ బలోపేతంగా ఉండేలా చూడాలి. అభివృద్ధిని బలమైన రంగంపైన రుద్దకుండా... దేశ ప్రజలందరికీ భాగస్వామ్యంతో పోటీపడేలా చేస్తే ఆర్థిక అభివృద్ధికి దగ్గరగా వెళ్లేందుకు పయనం సులభం అవుతుంది.

**ట పట్ట. హరి ప్రసాద్ ఊ**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్‌ను ప్రారంభించిన కేబీసీ గ్లోబల్

మౌలిక సదుపాయాలు మరియు ఈపీసీ సేవలలో ప్రముఖ పేరున్న నాసిక్‌కు చెందిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ (బిఎస్ఇ: 541161, ఎన్ఎస్ఇ: కెబిసిగ్లోబల్), పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరణలో భాగంగా ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కొత్త పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 13, 2025న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఈ చర్యను ఆమోదించింది. కొత్త కంపెనీ సౌర మరియు హైబ్రిడ్ ఇంధన పరిష్కారాలపై దృష్టి పెడుతుంది, స్థిరత్వం మరియు గ్రీన్ టెక్నాలజీ పట్ల కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది, 100% యాజమాన్యం ధరణ్ ఇన్‌ఫ్రా- ఈపీసీ లిమిటెడ్‌తోనే ఉంటుంది.

ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ పునరుత్పాదక ఇంధన మాడ్యూల్స్, సెల్స్ మరియు ఉపకరణాల తయారీ, డిజైన్, అభివృద్ధి, మెరుగుదల వంటి విస్తృత కార్యకలాపాలలో పాల్గొంటుంది. ఇందులో పరిశోధన, వ్యాపారం, కొనుగోలు, అమ్మకం, హోల్‌సేలింగ్, రిటైలింగ్, పంపిణీ, దిగుమతి, ఎగుమతి, అసెంబుల్, ఫ్యాబ్రికేటింగ్, రిపేర్, నిర్వహణ, మార్పు మరియు సౌర విద్యుత్ ప్రాజెక్టులు మరియు హైబ్రిడ్ వ్యవస్థలను నిర్వహించడం వంటివి ఉంటాయి - సౌర విద్యుత్ ప్రాజెక్టులకు ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

"ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ఏర్పాటు మా వైవిధ్యీకరణ ప్రయాణంలో ఒక సహజ పురోగతి. పునరుత్పాదక శక్తి ఇకపై ఒక ఎంపిక కాదు, ఒక అవసరం. స్థిరమైన వ్యాపార వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తూనే పరిశుభ్రమైన, పచ్చటి భవిష్యత్తుకు దోహదపడాలనే మా దీర్ఘకాలిక దార్శనికతను ఈ చొరవ బలోపేతం చేస్తుంది" అని కంపెనీ యాజమాన్యం తెలిపింది.

## అద్భుత ర్యాంకులు అందుకున్న ఆకాశ్ వికాసం



వారంగల్ :ప్రముఖ పరీక్షా సిద్ధత సంస్థ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్) వారంగల్ కేంద్రానికి చెందిన 133 మంది విద్యార్థులు నీట్ యుజి 2025 పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను నిరూపించారు. ఈ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిన్న విడుదల చేసింది.

ఈ విజయవంతమైన విద్యార్థుల్లో దీపికా ఝున్వార్ (ఎఐఆర్ 1986), ప్రత్యికాంతం ప్రణవిత (ఎఐఆర్ 38935), వర్ణ శ్రీ (ఎఐఆర్ 70000), తేజస్విని త్రిపురోజు (ఎఐఆర్ 98706) తదితరులు ఉన్నారు. వీరందరూ ఎఇఎస్ఎల్ క్లాస్‌రూమ్ ప్రోగ్రాంలో శిక్షణ పొందినవారే కావడం గమనార్హం. విద్యార్థులు మాట్లాడుతూ, " ఎఇఎస్ఎల్ అందించిన కంటెంట్, నిపుణుల బోధన, వ్యక్తిగత మెంటారింగ్ వలన మేము క్లిష్టమైన అంశాలను బాగా అర్థం చేసుకుని విజయం సాధించగలిగాం" అన్నారు.

ఎఇఎస్ఎల్ చీఫ్ అకడమిక్ %ఊ% బిజినెస్ హెడ్ శ్రీ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, "మా విద్యార్థుల అద్భుత ర్యాంకులు ఎఇఎస్ఎల్ అకడమిక్ మోడల్, టీచింగ్ మెథడాలజీ మరియు కృషి చేసే విద్యార్థుల నిబద్ధతకు ప్రతిఫలం. వీరికి మెడికల్ రంగంలో గొప్ప భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నాము" అని పేర్కొన్నారు.

## శామ్ సంగ్ తో చేతులు కలిపిన, ఐఐటీ మద్రాస్



ఐఐటీ మద్రాస్‌తో ఐదు సంవత్సరాల అవగాహన ఒప్పందం పై సంతకం చేయడం ద్వారా శామ్సంగ్ ఆర్ %ఊ% డి ఇన్‌స్టిట్యూట్, నోయిడా తన పరిశ్రమ-విద్యా సంబంధాలను మరింతగా పెంచుకోవడంలో ఒక ముఖ్యమైన అడుగు ముందుకు వేసింది. సహకార పరిశోధనలను పెంపొందించడం, సాంకేతిక అభివృద్ధిని వేగవంతం చేయడం మరియు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం.

శ్రీ -నోయిడా మేనేజింగ్ డైరెక్టర్ క్యుంగ్యున్ రూ, ప్రజలు మరియు సంఘాలకు సాధికారత కల్పించే సాంకేతికతలను నిర్మించడానికి శామ్సంగ్ కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. ఈ సహకారం ఒక ముఖ్యమైన మైలురాయి అని, ముఖ్యంగా భారతీయ ప్రాంతీయ భాషల మెరుగైన ఏకీకరణతో గెలాక్సీ ఎఐ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడంలో, చివరికి దేశవ్యాప్తంగా భాషా అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు.

విద్యా పరంగా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటి ఈ భాగస్వామ్యం పట్ల తాము ఎంత గర్వంగా ఉన్నారో వ్యక్తం చేశారు. ఆయన ప్రకారం, ఇది ఎఐ టెక్నాలజీలను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సంచలనాత్మక పరిశోధనలకు వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా, ఈ సహకారం విద్యార్థులు మరియు పరిశోధకులు సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక పరిశ్రమ పరిష్కారాలతో అనుసంధానించడానికి సహాయపడుతుంది, నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతిక దృశ్యాన్ని నావిగేట్ చేయడానికి వారిని సిద్ధం చేస్తుంది.

## రాజస్థాన్‌లో రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్ట్‌ను రామిన్‌ఫో గెలుచుకుంది



హైదరాబాద్‌కు చెందిన టెక్ సొల్యూషన్స్ కంపెనీ అయిన రామిన్‌ఫో లిమిటెడ్, రాజస్థాన్‌లోని రాష్ట్ర ప్రభుత్వ భవనాలలో 73 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ఫోటోవోల్టాయిక్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి రాజస్థాన్ రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఆర్ఇసిఎల్) నుండి ₹474 కోట్ల ఆర్డర్‌ను పొందింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ ఎ ఎమ్) కింద ఇవ్వబడిన ఈ ప్రాజెక్ట్‌లో డిజైన్, సరఫరా, నిర్మాణం, పరీక్ష, కమీషనింగ్ మరియు 25 సంవత్సరాల ఆపరేషన్ మరియు నిర్వహణ ఉన్నాయి. ఈ పనిని 51% రామిన్‌ఫో యాజమాన్యంలోని ఎస్.పి.వి అయిన రామిన్‌ఫో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అమలు చేస్తుంది.

పునరుత్పాదక ఇంధన రంగంలోకి రామిన్‌ఫో ప్రవేశం స్థిరమైన వృద్ధిపై దాని దృష్టిని ప్రతిబింబిస్తుంది. భారతదేశ రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం 13.7 %+ఔ%కి చేరుకోవడం మరియు 2033 నాటికి యు.ఎస్.డి 4.46 బిలియన్ల మార్కెట్‌ను అంచనా వేయడంతో, కంపెనీ ఈ పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ పరివర్తనను వేగవంతం చేయడానికి వినూత్నమైన, విశ్వసనీయమైన మరియు ఖర్చుతో కూడుకున్న సౌర పరిష్కారాలను అందించడంలో కంపెనీ నిబద్ధతను ఎండీ ఎల్. శ్రీనాథ్ రెడ్డి నొక్కిచెప్పారు.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

## దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ట్రేడింగ్ మొదలుపెట్టాయి.



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మదుపర్లు కాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. తొలుత స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టిన స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్నాయి.

ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 190 పాయింట్ల నష్టంతో 81,599 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో 24,873 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్‌ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్‌ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టీ, ఎంఅండ్‌ఎం షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి.

అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.44 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,399 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

అమెరికా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. నాస్‌డాక్ 1.52 శాతం, ఎస్ అండ్ పీ 500.. 0.94 శాతం, డోజోన్స్ 0.75 శాతం లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.50 శాతం లాభంతో ట్రేడవుతుండగా.. హాంగ్‌సెంగ్ 0.25 శాతం, షాంఘై 0.21 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్‌ఎక్స్ 0.22 శాతం నష్టంతో ట్రేడవుతున్నాయి.

విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,539 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.5,781 కోట్ల షేర్లను కొనుగోలు

# సిఇబి తో టీసీఎస్ ఒప్పందం




పారిస్ ఎ ముంబై, జూన్ 16: ఐటీ సేవలు, కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామి అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) , దాని కార్యకలాపాలను ఆధునీకరించడానికి మరియు ఎక్కువ సామర్థ్యాన్ని పెంచడానికి కౌన్సిల్ ఆఫ్ యూరప్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (సిఇబి)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ సహకారంలో భాగంగా, టీసీఎస్ సంక్లిష్ట లావాదేవీలను క్రమబద్ధీకరించడానికి మరియు కృత్రిమ మేధస్సు మరియు ఆటోమేషన్‌ను ఉపయోగించి కీలక సయోధ్య ప్రక్రియలను ఆటోమేట్ చేయడానికి బ్యాంక్‌కు సహాయపడటానికి టీసీఎస్ బాన్‌సిఎస్‌టిఎమ్ ఫర్ రికన్సిలియేషన్స్‌ను అమలు చేస్తుంది.

టీసీఎస్ బాఎన్‌సిఎస్ ఫర్ రికన్సిలియేషన్స్ అమలుతో, సిఇబి లావాదేవీ సరిపోలిక మరియు మినహాయింపు నిర్వహణ నుండి దర్యాప్తు మరియు నివేదన వరకు మొత్తం సయోధ్య జీవితచక్రాన్ని ఆటోమేట్ చేయగలదు. ఈ ఉత్పత్తి రియల్-టైమ్ విజిబిలిటీ మరియు ఎక్కువ పారదర్శకతను అందిస్తుంది, అదే సమయంలో మాన్యువల్ ప్రయత్నం మరియు టర్నరౌండ్ సమయాలను తగ్గిస్తుంది. బ్యాంక్ యొక్క ప్రధాన వ్యవస్థలతో దాని ఏకీకరణ మెరుగైన నియంత్రణ మరియు వేగవంతమైన రోజువారీ సయోధ్యలను అనుమతిస్తుంది. ఫైల్ లోడింగ్, పిడిఎఫ్ స్టేట్‌మెంట్‌ల వెలికితీత మరియు సరిపోలని ఎంట్రీల కోసం సయోధ్యలు వంటి కీలకమైన పనులను ఆటోమేట్ చేయడానికి అవసరమైన సాధనాలను కూడా బ్యాంక్ కలిగి ఉంటుంది.

పారిస్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన సిఇబి, యూరప్ అంతటా ఉన్న 43 సభ్య దేశాలలో సామాజిక చేరికను ప్రోత్సహించే సామాజిక అభివృద్ధి బ్యాంకు. సిఇబి విద్య, ఆరోగ్యం మరియు సరసమైన గృహనిర్మాణం వంటి సామాజిక రంగాలలో పెట్టుబడులకు ఆర్థిక సహాయం చేస్తుంది మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది, బలహీన వర్గాల అవసరాలపై దృష్టి పెడుతుంది.

బ్యాంకు నుండి రుణగ్రహీతలలో ప్రభుత్వాలు, స్థానిక మరియు ప్రాంతీయ అధికారులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకులు, లాభాపేక్షలేని సంస్థలు మరియు ఇతరులు ఉన్నారు. యూరప్ అంతటా బిలియన్ల యూరోల రుణ ఆమోదాలను కలిగి ఉన్న పోర్ట్‌ఫోలియోతో, బ్యాంకుకు దాని పెరుగుతున్న లావాదేవీల పరిమాణాన్ని నిర్వహించడానికి బలమైన పరిష్కారం అవసరం. టీసీఎస్ బాఎన్‌సిఎస్ ఫర్ రికన్సిలియేషన్స్, బహుళ ఖాతాలలో సంక్లిష్టత మరియు స్కేల్‌ను బాగా నిర్వహించడానికి సిఇబి యొక్క సయోధ్య కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది.

సిఇబి ఫైనాన్స్ అండ్ రిస్క్ సిస్టమ్స్ హెడ్ స్టెఫానో మైఖేలాంజెలి మాట్లాడుతూ, "సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా దాని సభ్య దేశాలలో సామాజిక అభివృద్ధిని పెంపొందించడానికి సిఇబి స్పష్టమైన ఆదేశాన్ని కలిగి ఉంది. విశ్వసనీయమైన, దృఢమైన మరియు సురక్షితమైన సయోధ్య పరిష్కారం ఈ దార్శనికతకు కీలకం. అధిక ఎస్టీపీ (స్ట్రెయిట్-త్రూ ప్రాసెస్‌లు)తో సయోధ్యలో ఆటోమేషన్ మాది వంటి సంస్థలకు దోష రహిత కార్యకలాపాలను నిర్ధారించడంలో కీలకమైనది. సయోధ్యల కోసం టీసీఎస్ బాఎన్‌సిఎస్ తో, పారదర్శకంగా, ఆడిట్ చేయగల ఫలితాల కోసం, ముఖ్యంగా అధిక-విలువ లావాదేవీల కోసం మాన్యువల్ సయోధ్య ప్రాసెసింగ్ మరియు రిపోర్టింగ్‌ను మేము తొలగించగలుగుతాము. కార్యకలాపాల మొత్తం సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా, మా వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్ 2023-2027కి అనుగుణంగా మేము సేవలందించే దేశాలలో ఆర్థిక వృద్ధిని పెంచే మా పెద్ద దృష్టిని అందించగలము." అన్నారు.

టీసీఎస్, ఫైనాన్షియల్ సొల్యూషన్స్ గ్లోబల్ హెడ్ వెంకటేశ్వరన్ శ్రీనివాసన్ మాట్లాడుతూ, "సిఇబి వంటి సంస్థతో భాగస్వామ్యం చేసుకోవడం మరియు దాని సభ్య దేశాలలో సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరచడం అనే దాని వ్యూహాత్మక లక్ష్యానికి మద్దతు ఇవ్వడం మాకు సంతోషంగా ఉంది. టీసీఎస్ బాఎన్‌సిఎస్ విస్తరణతో, సిఇబి కార్యకలాపాలలో గణనీయ-మైన సామర్థ్యాన్ని పొందగలుగుతుంది, ఇది బ్యాంకుకు అధిక స్థాయిలో పనిచేయగల సామర్థ్యాన్ని ఇస్తుంది.

మా క్లయింట్‌లు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటానికి సహాయపడటానికి మేము ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తాము. అన్నారు.

## ఎస్‌బీఐ లైఫ్ హామీలకు తండ్రి ప్రేమతో నిబద్ధత



ఇండియా: చాలా సందర్భాల్లో తండ్రులు నిశ్శబ్దంగా తమ కుటుంబానికి మొక్కవోని చిత్తశుద్ధితో శక్తి, స్థిరత్వాన్ని అందించే మూలస్తంభంగా నిలుస్తుంటారు. తమ కుటుంబ సభ్యుల సంక్షేమానికి, వారి భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ తండ్రులు ఇటు వ్యక్తిగత, అటు వృత్తిగత బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ఉంటారు. ఈ ఫాదర్స్ డే సందర్భంగా, తండ్రి అందించే శక్తిని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో వారు చూపే చిత్తశుద్ధిని హృదయానికి హత్తుకునే విధంగా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తమ #PapaHainNa డిజిటల్ ప్రాపర్టీ కింద "పాపా భూల్తే నహీ" అనే డీవీసీని రూపొందించింది. నిత్యం పలు రకాల పాత్రలను పోషిస్తున్నా,తమ ప్రియమైన వారికి ఇచ్చిన హామీలను ఎన్నడూ మర్చిపోని నాన్నలకు ఇది అంకితం. ఆప్యాయత, క్రమశిక్షణ, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే స్వభావం గల నాన్నల జీవితంలోని క్షణాలను ఇది ఆవిష్కరిస్తుంది. ఈ వైరుధ్యమనేది చాలా చిన్నదే అయినప్పటికీ చాలా శక్తివంతమైనది: అధికారంతో ఆదేశాలిచ్చే తండ్రులు అంతే ప్రేమగా లాలిస్తారు కూడా. మొక్కవోని నిబద్ధతతో వారు ఏ విధంగా, సునాయాసంగా వివిధ పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేస్తారనేది. "జో అప్నే ఇరాదే ఔర్ అప్నోం సే కియే వాదే కభీ భూల్తే నహీ.. వో పాపా హై నా" (తమ సంకల్పాన్ని, తమకు ప్రియమైన వారికి ఇచ్చిన వాగ్దానాన్ని ఎన్నడూ మర్చిపోని వ్యక్తి ..నాన్న ఉన్నారుగా) అంటూ ఒక స్పష్టమైన సందేశాన్ని ఇది అందిస్తుంది. డిజిటల్ వీడియో ఆవిష్కరణ సందర్భంగా, "చాలా సందర్భాల్లో తండ్రులు, స్థిరంగా, నిస్వార్థంగా, మొక్కవోని నిబద్ధతతో మన జీవితాల్లో నిశ్శబ్దంగా కీలక పాత్ర పోషిస్తుంటారు. మన కోసమే కాదు మనకు ఎంతో ప్రియమైన వారి కోసం ఏదైనా చేయడంలో ఒక లక్ష్యం అంటూ ఉంటుంది. 'అప్నే లియే, అప్నోం కే లియే' అనే మా బ్రాండ్ తత్వాన్ని ప్రతిఫలించే ఈ డీవీసీ ద్వారా నాన్నలకు సెల్యూట్ చేస్తున్నాం" అనిఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆఫ్ బ్రాండ్, కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ సీఎస్ఆర్ రవీంద్ర శర్మ తెలిపారు. "స్ఫూర్తివంతమైన మా ఫాదర్స్ డే క్యాంపెయిన్‌తో 'పాపా హై నా' సారాంశాన్ని మరింత లోతుగా తెలియజేసేలా ఎస్‌బీఐ లైఫ్‌తో మరోసారి జట్టు కట్టడం మాకు గర్వకారణం. తమకెంతో ప్రియమైన వారికి ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటూ జాతి నిర్మాణంలో తండ్రులు పాలుపంచుకునే క్రమాన్ని ఈ చిత్రం అందంగా ఆవిష్కరించింది" అని డెంట్సు క్రియేటివ్ ఐసోబార్ ప్రెసిడెంట్ సాహిల్ షా చెప్పారు.

## భారతదేశంలోని సత్యార్థి సమ్మర్ స్కూల్‌లో 22 దేశాలు చేరాయి



న్యూఢిల్లీ: ప్రపంచంలోని మొట్టమొదటి కారుణ్య అభ్యాస కార్యక్రమం - సత్యార్థి సమ్మర్ స్కూల్ (%ూూ%)లో పాల్గొన్నవారు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని సంజయ్ శిబిరాన్ని సందర్శించారు. పాల్గొన్నవారు బాల్ మిత్ర మండల్ బాల నాయకులతో సంభాషించారు, వారి పరివర్తన యొక్క స్ఫూర్తిదాయకమైన కథలను విన్నారు, వారితో కలిసి నృత్యం చేశారు మరియు పాడారు. వారు ఇప్పుడు నాయకులు మరియు మార్పు తయారీదారుల పాత్ర పోషిస్తున్న మాజీ బాల కార్మికులను కూడా కలిశారు. ఆ తర్వాత, పాల్గొన్న వారందరూ రాజస్థాన్‌లోని బాల్ ఆశ్రమానికి చేరుకున్నారు, అక్కడ వారు ప్రపంచ నాయకులు మరియు ప్రముఖులతో ప్రత్యేక, ఇంటెన్సివ్ సెషన్‌లలో పాల్గొంటున్నారు. జూన్ 8న ప్రారంభమైన సత్యార్థి సమ్మర్ స్కూల్ జూలై 5 వరకు న్యూఢిల్లీ మరియు రాజస్థాన్‌లో కొనసాగుతుంది. సత్యార్థి మూవ్‌మెంట్ ఫర్ గ్లోబల్ కంపాషన్ (%ూవీ+జ%) యొక్క ఈ 30 రోజుల కారుణ్య-కేంద్రీకృత అభ్యాస కార్యక్రమం నోబెల్ శాంతి గ్రహీత కైలాష్ సత్యార్థి యొక్క దార్శనికత మరియు కరుణ తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొందింది.

కైలాష్ సత్యార్థి ప్రకారం, కరుణ అనేది ఇతరుల బాధలను ఒకరి స్వంత బాధగా భావించడం నుండి ఉద్భవించే శక్తి మరియు నిస్వార్థ చర్యను ప్రేరేపిస్తుంది. "ఇంతకు ముందు ఇంతమంది తెలివైన యువకులు కలిసి రాలేదు. బయట నిలబడి చప్పట్లు కొట్టే వారి వల్ల చరిత్ర సృష్టించబడదుబీ బరిలోకి దిగి మార్పు తీసుకొచ్చే వారి వల్లే అది జరుగుతుంది, మార్పు ఒక్కటే నిజం" అని ఆయన అన్నారు. %ూవీ+జ జుజూ% అస్మితా సత్యార్థి మాట్లాడుతూ, "%ూూ% 2025 మొదటి బ్యాచ్‌లో చాలా దేశాలు, విశ్వవిద్యాలయాలు మరియు విభాగాల నుండి చాలా మంది యువకులను చూడటం ఉత్సాహంగా ఉంది. యువ మార్పును సృష్టించేవారి స్ఫూర్తిదాయకమైన కథలను నేను వింటున్నాను మరియు వారు కరుణామయ ప్రపంచాన్ని సృష్టించడానికి కలిసి రావడాన్ని చూస్తున్నాను."ఈ చొరవ లైబీరియా, యుఎస్, కామెరూన్, వియత్నాం, తజికిస్తాన్, మెక్సికో, పాలస్తీనా, తూర్పు తైమూర్, నేపాల్, భూటాన్ మరియు భారతదేశం వంటి దేశాల నుండి 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల మార్పును సృష్టించేవారిని ఒకచోట చేర్చుతోంది - వీరు కరుణ ద్వారా జీవితాన్ని మరియు నాయకత్వాన్ని తిరిగి ఊహించుకోవడానికి కలిసి వచ్చారు. 22 దేశాలలోని 250 కి పైగా విశ్వవిద్యాలయాల నుండి సుమారు 1300 దరఖాస్తుల నుండి ఎంపిక చేయబడిన తర్వాత 26 మంది యువకులు ఈ వినూత్న చొరవలో భాగమయ్యారు. ఈ బృందం బంజారా విద్యా కేంద్రాలను కూడా సందర్శించి బంజారా కమ్యూనిటీ సభ్యులతో సంభాషిస్తుంది.యునెస్కోలో సోషల్ అండ్ హ్యూమన్ సైన్సెస్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ గాబ్రియేలా రామోస్‌బీ అశోక విశ్వవిద్యాలయం ట్రస్టీల బోర్డు చైర్ ప్రమత్ రాజ్ సిన్హాబీ లైట్‌స్పీడ్ ఇండియా వెంచర్ పార్టనర్ వివేక్ గంభీర్‌బీ మరియు అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఫోటోగ్రాఫర్ మరియు మానవ హక్కుల కార్యకర్త లిసా క్రిస్టీన్ ఫ్యాకల్టీ సభ్యులలో ఉన్నారు. పాల్గొనేవారు సత్యార్థి కంపాషన్ కోషియంట్(%ాజు%) ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించి వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటూ, అట్టడుగు వర్గాల మధ్య నివసిస్తున్నారు మరియు నేర్చుకుంటున్నారు. పిల్లల హక్కుల నుండి వాతావరణ న్యాయం మరియు యువత నాయకత్వం నుండి ప్రజారోగ్యం వరకు, వారు బుద్ధి, ధైర్యం మరియు నైతిక జవాబుదారీతనంలో పాతుకుపోయిన సమస్య పరిష్కారాన్ని అభ్యసిస్తున్నారు.

## రిటైల్ రుణాల కోసం మారుతి సుజుకి ఈఎస్ఏఎఫ్ బ్యాంక్‌తో ఒప్పందం




న్యూఢిల్లీ, 16 జూన్ 2025: కొత్త కార్లు, ఉపయోగించిన కార్లు మరియు వాణిజ్య వాహనాలకు రిటైల్ ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడంలో సహకారం కోసం మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ (ఎం.ఎస్.ఐ.ఎల్.), ఈరోజు ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో ఒక అవగాహన ఒప్పందం (అవగాహన ఒప్పందం)పై సంతకం చేసినట్లు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో మారుతి సుజుకి మరియు ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క సంయుక్త నెట్‌వర్క్‌ను ప్రభావితం చేస్తుంది, ఇది విస్తృత శ్రేణి వినియోగదారులకు వాహన యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి మరియు సౌకర్యవంతంగా చేస్తుంది.మార్కెటింగ్ - సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పార్థో బెనర్జీ మరియు మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మారుతి సుజుకి ఫైనాన్స్ %ఊ% డ్రైవింగ్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ విశాల్ శర్మ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారుబీ ఎండీ - సీఈఓ శ్రీ కె. పాల్ థామస్ మరియు ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నుండి ఇతర సీనియర్ అధికారులతో పాటు.

ఈ భాగస్వామ్యం గురించి మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ -సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, "మారుతి సుజుకిలో, మేము మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి మరియు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తాము, ముఖ్యంగా అందుబాటులో ఉన్న ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడంలో. ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం వాహన యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది, ముఖ్యంగా మొదటిసారి కారు కొనుగోలు చేసేవారికి. దీని ద్వారా, మరిన్ని భారతీయ కుటుంబాలు మారుతి సుజుకిని కలిగి ఉండటం వల్ల కలిగే ఆనందాన్ని అనుభవించగలరని నిర్ధారిస్తూ, ఫైనాన్సింగ్ ఎంపికలు మరియు సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు పరిష్కారాలను మరింత మెరుగుపరచాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము."ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండీ సీఈఓ శ్రీ కె. పాల్ థామస్ ఇలా అన్నారు, "మా ఉద్దేశ్యంతో నడిచే మిషన్‌తో లోతుగా ప్రతిధ్వనించే సహకారంతో మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్‌తో భాగస్వామ్యం చేసుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో, జీవితాలను మరియు సమాజాలను శక్తివంతం చేయడానికి మేము ఫైనాన్స్‌ను ఒక మార్గంగా చూస్తాము. ఈ సహకారం విస్తృత కస్టమర్ స్థావరానికి, ముఖ్యంగా తక్కువ చొరబడిన ప్రాంతాలలో సరసమైన మరియు సౌకర్యవంతమైన మొబిలిటీ పరిష్కారాలను విస్తరించడంలో సహాయపడుతుంది. అందరికీ సమ్మిళిత అభివృద్ధి మరియు స్థిరమైన పురోగతిని ప్రోత్సహించాలనే మా లక్ష్యంలో ఇది ఒక ముందడుగు."

# జీ5 లో 27న ప్రీమియర్ 'విరాటపాలెం : పిసి మీనా రిపోర్టింగ్'

'రెక్కీ' లాంటి సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ తరువాత 'విరాటపాలెం : పిసి మీనా రిపోర్టింగ్' అనే ఓ ఉత్కంఠ రేపే వెబ్ సిరీస్‌తో మేకర్లు రాబోతోన్నారు. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన 'విరాటపాలెం : పిసిమీనా రిపోర్టింగ్' వెబ్ సిరీస్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోంది. అభిజ్ఞా వూతలూరు, చరణ్ లక్కరాజు నటించిన ఈ సిరీస్ జూన్ 27న జీ5లో మాత్రమే ప్రీమియర్ కానుంది.భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా జీ5దూసుకుపోతోంది. గ్రామీణ వాతావరణం, ప్రకృతి సౌందర్యాల నడుమ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా సరికొత్త తెలుగు ఒరిజినల్ సిరీస్ 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్'ను ప్రదర్శించడానికి జీ5 సిద్ధంగా ఉంది. గ్రామంలో ఉండే రహస్యాలు, దాన్ని ఛేదించేలా ఇంట్రెస్టింగ్‌గా సాగే ఇన్వెస్టిగేషన్ అన్నీ కలిపి సీటు అంచున కూర్చునేలా ఈ వెబ్ సిరీస్‌ను నిర్మిస్తున్నారు.1980ల నాటి మారుమూల, భయానక గ్రామమైన విరాటపాలెం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరికి ఉన్న శాపం, ప్రతి వధువు తన పెళ్లి రోజున మరణించడం, దీంతో దశాబ్ద కాలంగా ఏ వివాహం జరగకపోవడం వంటి అంశాలతో కథ ముందుకు సాగుతుంది. అలా చివరకు పెళ్లిళ్లు అనేవి జరగకుండా గ్రామం భయంతో స్తంభించిపోతుంది. ఒక పోలీసు కానిస్టేబుల్ (అభిజ్ఞ వూతలూరు) ఆ గ్రామానికి రావడం, అక్కడి శాపం గురించి తెలుసుకోవడం, ఆ రహస్యాన్ని ఛేదించడం అనే ఉత్కంఠభరితమైన కథనంతో అందరినీ ఆకట్టుకునేలా ఈ సిరీస్ ఉండబోతోంది.జీ5 తెలుగు బిజినెస్ హెడ్ - అనురాధ గూడూర్ మాట్లాడుతూ .. 'జీ5 లో సాధారణ ప్రజలను ప్రతిబింబించే, వారికి కనెక్ట్ అయ్యే కథల్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. 'విరాటపాలెం : పిసి మీనా రిపోర్టింగ్' అనేది ఉత్కంఠను కలిగిస్తూనే సామాజిక సందేశాన్ని కూడా అందిస్తుంది. భయం అనేది సమాజాన్ని ఎలా నియంత్రించగలదో, ధైర్యం అనేది దశాబ్దాల నిశ్శబ్దాన్ని ఎలా భంగపరచగలదో ఈ సిరీస్ చూపిస్తుంది' అని అన్నారు.దర్శకుడు కృష్ణ పోలూరు మాట్లాడుతూ .. "రెక్కీ' తర్వాత, మరోసారి జీ5తో కలిసి పనిచేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్' సిరీస్‌లో ఓ ఇంట్రెస్టింగ్ పాయింట్ ఉంటుంది. ప్రతి వధువు తన పెళ్లి రోజున మరణిస్తుంది. ఆ నమ్మకం భయంగా, భయం నిశ్శబ్దంగా మారిపోతుంది. అలా దశాబ్ద కాలంగా వివాహాలను ఆపివేసిన గ్రామంలోని ఆ నిశ్శబ్దాన్ని ఛేదించడమే ఈ సిరీస్ కథ. అక్కడ ఒక స్త్రీ అందరూ భయపడే ప్రశ్న అడగడానికి ధైర్యం చేస్తుంది' అని అన్నారు. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ నిర్మాత శ్రీరామ్ మాట్లాడుతూ .. "రెక్కీ' విజయం తర్వాత, 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్' కోసం మరోసారి జీ5తో చేతులు కలపడం చాలా బాగుంది. ఈ కథ నాకు మొదటి నుంచీ ప్రత్యేకంగా నిలిచింది. ఈ కథ విన్నప్పటి నుంచీ నన్ను వెంటాడుతూనే ఉంది. టెలివిజన్ కోసం కథలను సృష్టించడం, పాత్రలను పోషించడం కోసం సంవత్సరాలు గడిపిన వ్యక్తిగా ఈ ప్రాజెక్ట్ నాకు మరింత ఆవిష్కరించుకునేందుకు ఉపయోగపడింది. అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను' అని అన్నారు.అభిజ్ఞ వూతలూరు మాట్లాడుతూ .. '

ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం చాలా ఆనందంగా, సంతృప్తికరంగా ఉంది. ఈ పాత్రలో చాలా సున్నితత్వం, బలం ఉంటుంది. ముఖ్యంగా భయానికి అనుకూలంగా వాస్తవాలను తోసిపుచ్చే ప్రపంచంలో తిరిగి ప్రశ్నించే ఓ శక్తివంతమైన పాత్రలో కనిపిస్తాను. రియల్ లొకేషన్స్, గ్రామీణ వ్యక్తులతో కలిసి షూటింగ్ చేయడం మర్చిపోలేని అనుభూతి. ప్రేక్షకులు దీన్ని ఇష్టపడతారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను' అని అన్నారు. మూఢనమ్మకాలతో ఓ శక్తివంతమైన సందేశంతో ఉత్కంఠ భరితమైన 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్' రాబోతోంది. ఇది కేవలం సూపర్‌నేచురల్ థ్రిల్లర్ మాత్రమే కాదు భయం, సత్యం మధ్య జరిగే ఓ యుద్ధం. జూన్ 27 నుండి %గ్జుజు%5లో మాత్రమే ప్రసారం అయ్యే 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్' మిస్ అవ్వకండి.





# ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ

ఇరాన్ : ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే అక్కడి బ్యాంకులపై సైబర్ దాడులకు పాల్పడుతోంది. దీంతో వినియోగదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇరాన్లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్సైట్లలో కథనాలు వెలువడుతున్నాయి. ఆ బ్యాంక్ కస్టమర్లు ఏటీఎంల నుంచి నగదు తీసుకునేందుకు వీలుపడటం లేదు. ఇరాన్లోని పలు గ్యాస్ స్టేషన్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు సెఫా బ్యాంక్ ద్వారానే జరుగుతుంటాయి.

**దీనిపై సైబర్ దాడికి పాల్పడితే :**
దాని ప్రభావం గ్యాస్ స్టేషన్ల నిర్వహణపైనా పడుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. అప్రమత్తమైన సాంకేతిక నిపుణులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు తాజా పరిస్థితులపై ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ అధికార ప్రతినిధి స్పందించారు. బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. వినియోగదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**మరోసారి దాడులకు పాల్పడిన ఇజ్రాయెల్**
ఇరాన్పై ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడులు ఐదో రోజు కొనసాగుతున్నాయి. అణు స్థావరాలు, కీలక ప్రాంతాలే లక్ష్యంగా టెల్అవీవ్ మరోసారి విరుచుకుపడింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలో ఫైటర్ జెట్లతో బాంబుల మోత మోగించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది.

# జీ 7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోడీ

- కెనడా చేరుకున్న ప్రధాని
- 2015 తర్వాత మోదీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి
- ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత తగ్గిన దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీః : మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కెనడా కు చేరుకున్నారు. అక్కడ జరగనున్న జీ7 సదస్సులో మోదీ పాల్గొననున్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సులో పాల్గొనున్నారు. ఈక్రమంలో సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) కెనడాలో కాల్గరీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. 2015 తర్వాత మోదీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి.
జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. 2023లో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు తెగిపోయాయి. మళ్లీ ఇన్నాళ్లకు మోడీ కెనడాలో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. దీంతో ప్రపంచమంతా సర్వత్రా ఆసక్తిగా చూస్తోంది. ఇక ప్రధాని మోడీ 2019 నుంచి జీ7 సమావేశాలకు హాజరవుతూ వస్తున్నారు.కనడాలోని ఆల్బెర్టాలోని కననాస్కిస్ గ్రామంలో జరుగుతున్న జీ 7 శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొననున్నారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ అధికారిక ఆహ్వానం మేరకు 2015 తర్వాత ప్రధాని మోడీ కెనడాలో పర్యటిస్తున్న తొలి పర్యటన ఇది.జీ 7 సదస్సు సోమవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్లో యునైటెడ్ స్టేట్స్, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్డమ్, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్, యూరోపియన్ యూనియన్తో సహా ప్రపంచంలోని అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లోనే కొందరు నాయకులంతా ఒకచోట చేరనున్నారు. ప్రధానంగా ఈ సమ్మిట్లో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. వాస్తవానికి భారత దేశం జీ7లో సభ్యత్వం లేదు. అయినా కూడా 2019 నుంచి మోడీకి ఆహ్వానాలు అందుతున్నాయి. ప్రస్తుతం కెనడా ఆహ్వానం మేరకు వెళ్లారు. ఇక ఇటీవల భారతదేశం.. పాకిస్థాన్పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో తొలిసారి మోడీ అంతర్జాతీయ పర్యటన చేపట్టడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ద్వైపాక్షిక సంబంధాల్లో భాగంగా ఈ అంశాన్ని ప్రధాని మోడీ లేవనెత్తే అవకాశం ఉంది.



**జీ7 సమ్మిట్ అజెండా :**
పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం. అలాగే ట్రంప్ విధించిన సుంకాలు. భౌగోళికంగా చోటుచేసుకున్న రాజకీయ ఉద్రిక్తతలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. జీ7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు. కాగా.. తిరుగు ప్రయాణంలో భాగంగా ఈనెల 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## కాల్పుల విరమణ కాదు, ముగింపు కోసం చూస్తున్నాం

### ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధంపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



వాషింగ్టన్ : ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య ఘర్షణ 5వ రోజుకు చేరుకుంది. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణ కారణంగా మధ్యప్రాచ్యంతో పాటు ప్రపంచం మొత్తం ఆందోళన చెందుతోంది. ఇదిలా ఉంటే, ఈ ఘర్షణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వానికి విరామం అవసరం లేదని చెప్పారు. "మేము కాల్పుల విరమణ కన్న మెరుగైన దానిని చూస్తున్నాము" అని విలేకరులతో అన్నారు. "కాల్పులు విరమణ కాదు, శాశ్వత ముగింపు" అని అన్నారు.
రెండు దేశాల ఘర్షణ వల్ల 200 మందికి పైగా ప్రజలు చనిపోయారు. చమురు మార్కెట్లు ఈ ఘర్షణ వల్ల తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, రెండు దేశాల మధ్య శత్రుత్వానికి శాశ్వత ముగింపు ఉండాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా వైఖరి, ఇజ్రాయిల్కు అందించిన సహాయం గురించి ట్రంప్ మాట్లాడుతూ.. " ప్రస్తుతం, మేము చాలా బాగానే ఉన్నాము. గుర్తుంచుకోండి, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు" అని అన్నారు.
ఇదిలా ఉంటే, కెనడాలో జరుగుతున్న జీ 7 శిఖరాగ్ర సమావేశం నుంచి ట్రంప్ ముందుగానే అమెరికాకు తిరిగి వచ్చారు. ఆయన అమెరికా వెళ్లడంపై ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ.. కాల్పుల విరమణ కోసం ట్రంప్ వెళ్లినట్లు చెప్పారు. అయితే, మక్రాన్ వ్యాఖ్యల్ని ట్రంప్ కొట్టిపారేశారు. "నేను ఎందుకు వాషింగ్టన్ వెళ్తున్నానో మక్రాన్కి తెలియదు. కాల్పుల విరమణతో ఖచ్చితంగా సంబంధం లేదు. దాని కన్నా పెద్దది" అని ట్రంప్ అన్నారు.



# జాతీయ విద్యా విధానం దేశానికి గేమ్ ఛేంజర్

- అన్ని రాష్ట్రాలు దాన్ని అమలు చేయాలి
- భాషల ఆధారంగా దేశం విడిపోతే భరించలేం
- కొందరు దేశ భాషల పట్ల వ్యతిరేకత చూపడం సరికాదు
- అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ఎదుగుతోంది ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారతదేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించలేమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది విద్యారంగంలో ఒక 'గేమ్ ఛేంజర్' అవుతుందని, దేశాభివృద్ధిని మరింతగా పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఎందుకు ఇతర భాషలంటే వ్యతిరేకత? :**
పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్గా ఉన్న జగదీప్ ధన?డ్ ఎవరి పేరు చెప్పకుండా పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు."గత దశాబ్దకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం?" అని ఆయన ప్రశ్నించారు.

**ఇండియా గ్రేట్ :**
ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారత్లో ఉన్నన్ని భాషలు లేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి."పార్లమెంట్లో సభ్యులు 22 భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది" అని జగదీప్ ధన?డ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్తు పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.

**గేమ్ ఛేంజర్ :**
నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని, ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు."జాతీయ విద్యా విధానంలో ఏమి ఉందో గ్రహించాలి. దీనిని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మన అబ్బాయిలు, అమ్మాయిలు వర్క్షాప్ల ద్వారా ఈ జాతీయ విద్యా విధానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఉపరాష్ట్రపతి అన్నారు.
'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు.రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

## "నువ్వు ఒక పిరికిపంద, నీకు సిగ్గులేదు"

- పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్పై సొంత ప్రజలు విమర్శ
- అమెరికా పర్యటనలో ఘోర అవమానం
- నియంత, సిగ్గులేదు అంటూ దూషణ



న్యూఢిల్లీ "ఆపరేషన్ సిందూర్" తర్వాత పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్కి ఆ దేశం ఫీల్డ్ మార్షల్గా పదోన్నతి కల్పించింది. అయితే, ఆ దేశ ప్రజలు ఆసిమ్ మునీర్ "ఫీల్డ్ మార్షల్ కాదు ఫేయిల్డ్ మార్షల్" అంటూ విమర్శిస్తున్నారు. తాజాగా, ఆసిమ్ మునీర్ అధికారిక పర్యటన కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ ఆయనకు తీవ్ర అవమానం జరిగింది. వాషింగ్టన్లో పాకిస్తాన్ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.
వాషింగ్టన్లో మునీర్ ఉంటున్న హోటల్ ముందు పెద్ద ఎత్తున జనాలు గుమిగూడి, అతడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్లో ప్రజాస్వామ్యానికి ఆసిమ్ మునీర్ అడ్డుగా ఉన్నాడని ఆరోపించారు. హోటల్ భవనం నుంచి పాక్ ఆర్మీ చీఫ్ బయటకు వెళ్తుండగా ప్రజలు "ఆసిమ్ మనీర్ నువ్వు పిరికివాడివి, నీకు సిగ్గులేదు, సామూహిక హంతకుడివి, నువ్వు నియంత" అంటూ నినాదాలు చేశారు.
పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ని ఆ దేశంలోని ఒక వర్గం తీవ్రంగా విమర్శిస్తోంది. ముఖ్యంగా, పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ, దాని మద్దతుదారులు తాజా నిరసనలు నిర్వహించినట్లు తెలుస్తోంది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్, పీటీఐ కార్యకర్తల అరెస్టులకు మునీర్ కారణమని ఆ పార్టీ, దాని మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. మునీర్ అధికారిక పర్యటనకు ముందే అమెరికాలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం వెలుపల నిరసనలు నిర్వహించారు. అమెరికాతో సైనిక మరియు వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఐదు రోజుల అధికారిక పర్యటన కోసం మునీర్ ఆదివారం వాషింగ్టన్ వెళ్లినట్లు ఆ దేశ మీడియా చెబుతోంది.

# తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

- 2027 జనగణనలో కులగణన కూడా ఉంటుంది
- కొందరు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు
- కేంద్ర హెూంశాఖ అధికార ప్రతినిధి క్లారిటీ

న్యూఢిల్లీ : 2027లో జరగనున్న జన గణనలో భాగంగా కులాల సమాచారాన్ని కూడా సేకరిస్తామని కేంద్ర హెూంశాఖ సోమవారం వెల్లడించింది. జన గణనపై కేంద్ర సర్కారు విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్లో కులగణన ప్రస్తావన లేదంటూ కొందరు తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని తెలిపింది. "ఈసారి దేశంలో నిర్వహించనున్న జనగణనపై నోటిఫికేషన్ను ఈరోజే (సోమవారం) అధికారిక గెజిట్లో ప్రచురించాం. జనగణనలో భాగంగా కులగణన కూడా జరుగుతుంది" అని హెూంశాఖ అధికార ప్రతినిధి స్పష్టం చేశారు. "జనగణనలో భాగంగా కులగణన కూడా జరుగుతుందని ఈ ఏడాది ఏప్రిల్ 30, జూన్ 4, జూన్ 15 తేదీల్లో మేం(కేంద్ర హెూంశాఖ) విడుదల చేసిన ప్రెస్ రిలీజ్లలో ప్రస్తావించాం. అయినా కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు" అని వెల్లడించారు.
కేంద్రం మరో యూటర్న్ తీసుకుందా?- కాంగ్రెస్ ప్రశ్న "16వ జనగణనలో భాగంగా కులగణన చేపడతామని కేంద్ర సర్కారు గతంలో చెప్పింది. సోమవారం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్లో కులం అనే ప్రస్తావనే కనిపించలేదు. ఈవిషయంలోనూ ప్రభుత్వం యూ-టర్న్ తీసుకుందా?" అని ప్రశ్నిస్తూ సోమవారం రోజు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని మోదీ సర్కారు యూటర్న్ ఉస్తాద్గా మారిందని ఆయన విమర్శించారు. కులగణనను నిర్వహించడంలో, కులాలవారీగా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర నమూనాను అనుసరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు.

**34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు :**
జనగణనపై కేంద్ర సర్కారు గెజిట్ నోటిఫికేషన్ను విడుదల చేయడంతో సోమవారం (జూన్ 16) నుంచే జనాభా లెక్కింపు ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్లుగా భావించాలి. రెండు దశల్లో జనగణన ప్రక్రియను నిర్వహించనున్నారు. మంచు ఎక్కువగా ఉండే జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్లోని పలు ప్రాంతాల్లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి కల్లా జన గణనను పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా మిగతా అన్ని ప్రాంతాల్లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కలను పూర్తి చేస్తారు. మన దేశంలో 15 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణనలో 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ ట్యాబ్ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలో కొనసాగుతుంది. ప్రభుత్వం సూచించే అధికారిక పోర్టల్స్, యాప్లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటును సైతం కల్పిస్తారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హెూంశాఖ తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత




కట్టుదిట్టంగా చేపడుతామని పేర్కొంది.

**కరోనా కారణంగా 2020లో అవాంతరం :**
సాధారణంగా మనదేశంలో పదేళ్లకోసారి జనాభా లెక్కలను నిర్వహించేవారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించిన ప్రక్రియను 2020లోనే చేపట్టాల్సింది. అయితే కరోనా మహమ్మారి వ్యాప్తి కారణంగా ఆ ఏడాదిలో జనాభా లెక్కలను సేకరించలేదు. జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సమాచారం. జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడంతో అందుకు కేంద్ర సర్కారు అంగీకారం తెలిపింది.

# సంజయ్ భండారీ మనీలాండరింగ్ కేసు

- రాబర్ట్ వాద్రాకు ఈడీ సమన్లు
- జూన్ 17న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీకి సంబంధించిన కేసులో రాబర్ట్ వాద్రా వాగ్మూలాన్ని రికార్డ్ చేయడానికే ఈ సమన్లు జారీ చేసినట్లు సోమవారం అధికారిక వర్గాలు తెలిపాయి.

**జూన్ 17న రావాల్సిందే! :**
సంజయ్ భండారీ అక్రమ నగదు చలామణి (మనీ లాండరింగ్) కేసులో తన వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికి జూన్ 17న ఈడీ ముందు రాబర్ట్ వాద్రా హాజరు కావాలని కోరినట్లు సదరు అధికారిక వర్గాలు తెలిపాయి.

**అనారోగ్య సమస్యలు :**
వాస్తవానికి జూన్ 10నే రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ 56 ఏళ్ల వాద్రా తనకు జూన్ 9న ఫ్లూ లాంటి లక్షణాలు ఉన్నాయని, ప్రోటోకాల్ ప్రకారం కొవిడ్ టెస్ట్ చేయించుకున్నానని చెప్పి, గైర్హాజరు అయ్యారు.
అయితే వాద్రాకు ఈడీ సమన్లు తప్పించుకునే ఉద్దేశం లేదని, ఈ నెల చివర్లో తన విదేశీ ప్రయాణానికి ముందుగానీ లేదా తరువాత ఎప్పుడైనా కానీ ఈడీ ముందు హాజరు కావడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది అప్పట్లో చెప్పారు.అయితే ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (పీఎంఎల్ఏ) కింద తన వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికి, తరువాత ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేయడానికి రాబర్ట్ వాద్రాకు ఈడీ తాజా సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది.

**మొత్తం 3 కేసులున్నాయ్ :**
రాబర్ట్ వాద్రాను ఈడీ 3 మనీ లాండరింగ్ కేసుల్లో విచారణ చేస్తోంది.
**మొదటిది** : హరియాణాలో 2008లో జరిగిన ఓ భూ ఒప్పందంలో అక్రమాలు జరిగాయంటూ మనీలాండరింగ్ కేసు నమోదు అయ్యింది. ఈ కేసు విషయంగా ఈడీ రాబర్ట్ వాద్రాను 3 రోజులపాటు ప్రశ్నించింది.

**రెండోది** : రాజస్థాన్లోని బికనీర్లో జరిగిన ఓ భూ ఒప్పందంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ మనీలాండరింగ్ కేసులోనూ రాబర్ట్ వాద్రాపై ఈడీ దర్యాప్తు చేస్తోంది.

**ముడోది** : 2016లో దిల్లీలో ఉన్న సంజయ్ భండారీ (63)పై ఆదాయపు పన్ను శాఖ రైడింగ్ చేసింది. ఇది జరిగిన వెంటనే అతను లండన్ పారిపోయాడు. అతనిని తిరిగి భారత్కు తీసుకువచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరుకూ ఈ నెల ప్రారంభంలో బ్రిటన్ సుప్రీంకోర్టో భారత్ ప్రభుత్వం అప్పీల్ చేసింది. అయితే దానిని యూకే కోర్ట్ తిరస్కరించింది. దీనితో భండారీని మన దేశానికి తీసుకువచ్చే అవకాశాలు దాదాపుగా లేకుండా పోయాయి.2009లో లండన్లోని 12, బ్రయాన్స్టన్ స్క్వేర్ ఇండిని భండారీ కొనుగోలు చేశాడు. అయితే దానిని రెనోవేషన్ చేయమని ఆదేశిస్తూ రాబర్ట్ వాద్రా నిధులు అందించినట్లు ఈడీ 2023లో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. అయితే తనకు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ లండన్లో ఎలాంటి ఆస్తులు లేవని రాబర్ట్ వాద్రా అంటున్నారు. తనపై 'రాజకీయ కక్ష'లతోనే ఇలా ఈడీ కేసులు పెట్టి 'వెంటాడి, వేధిస్తున్నారు' అని అన్నారు.

## ఆరు ఎయిరిండియా అంతర్జాతీయ సర్వీసులు రద్దు

### ఎయిరిండియా డ్రీమ్లైనర్ విమానాలకు కొనసాగుతున్న తనిఖీలు




న్యూఢిల్లీ : అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఎయిరిండియా డ్రీమ్లైనర్ విమానాలకు తనిఖీలు కొనసాగుతున్న వేళ అనేక సర్వీసులకు అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఒక్కరోజే ఎయిరిండియాకు చెందిన ఆరు అంతర్జాతీయ సర్వీసులు రద్దయ్యాయి. వీటిలో కొన్ని సాంకేతిక సమస్యలతో రద్దు కాగా డ్రీమ్లైనర్ విమానాల తనిఖీల నేపథ్యంలో మిగతావి నిలిచిపోయినట్లు సమాచారం.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆదేశాల మేరకు ఎయిరిండియా డ్రీమ్లైనర్ విమానాలకు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే జూన్ 17న ఆరు అంతర్జాతీయ సర్వీసులు రద్దయ్యాయి. వీటిలో లండన్-అమృత్సర్, దిల్లీ-దుబాయ్, బెంగళూరు-లండన్, దిల్లీ-వియన్నా, దిల్లీ-పారిస్, ముంబయి-శాన్ ఫ్రాన్సిస్కో సర్వీసులు ఉన్నాయి. శాన్ఫ్రాన్సిస్కో విమానానికి కోల్కతాలో భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సాంకేతిక సమస్యను గుర్తించినట్లు సమాచారం. దీంతో ప్రయాణికులను వారి గమ్యస్థానానికి చేర్చేందుకు ఎయిరిండియా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

**రెండ్రోజులు దాటినా కేరళలోనే ఎఫ్-35 ఫైటర్ జెట్.. ఏం జరిగింది..?**
మరోవైపు అహ్మదాబాద్-లండన్ మధ్య నడిచే విమాన సర్వీసును కూడా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు సదరు విమానయాన సంస్థ వెల్లడించింది. డీజీసీఏ ఆదేశాల మేరకు తనిఖీలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే కొన్ని సర్వీసులకు అంతరాయం ఏర్పడినట్లు తెలిపింది.

**162 మంది మృతదేహాలు గుర్తింపు :**
అహ్మదాబాద్లో ఎయిరిండియా విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 162 మందిని గుర్తించగా.. వాటిలో 120 మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించేందుకు వారి కుటుంబీకుల డీఎన్ఏ నమూనాలతో సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఇరాన్ క్షిపణి దాడులు

### దాగి ఉన్న దాని సాంకేతిక ఇబ్బందులు.. వ్యూహాలు

ఇరాన్ః ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణ మొదలై దాదాపు ఐదు రోజులైంది. టెహ్రాన్ ముఖ్యంగా టెల్అవీవ్పై రాత్రి వేళల్లోనే ఎక్కువగా క్షిపణి దాడులు చేయడాన్ని వ్యూహంగా పెట్టుకొంది. ప్రత్యర్థిని గందరగోళం, ఆశ్చర్యం, షాక్కు గురిచేయడానికి ఇది బాగానే ఉపయోగపడుతోంది. కానీ, నిశిరాత్రి దాడి చేయడం వెనుక కొన్ని సాంకేతికంగా తప్పనిపరిస్థితులు, మానసిక యుద్ధతంత్రం వంటివి ఉన్నాయి. ఇజ్రాయెల్ వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఆ వ్యూహం ఏమిటంటే..ఇరాన్ వద్ద ఇజ్రాయెల్ దగ్గర ఉన్నటువంటి అత్యాధునిక విమానాలు లేవు. ఉన్నవి కూడా పాత తరం అమెరికా, సోవియట్ రష్యా విమానాలే. ఇవి ఇజ్రాయెల్కు చేరాలంటే మాత్రం.. ఇరాక్, సిరియా, సౌదీ, జోర్డాన్, లెబనాన్ తదితర దేశాల్లో కొన్నింటి గగనతలాలపై నుంచి ప్రయాణించాల్సి ఉంటుంది. కానీ, ఆయా దేశాలు చూస్తూ తమ గగనతలాన్ని అమెరికా మిత్రదేశమైన ఇజ్రాయెల్పై దాడికి వాడుకోనివ్వవు. ఈ నేపథ్యంలో కచ్చితంగా క్షిపణులను ప్రయోగించాల్సిందే.

**సాంకేతిక ఇబ్బంది.. :**
ఇరాన్ వద్ద ఉన్న క్షిపణుల్లో 2,000 కిలోమీటర్లకు పైబడి రేంజి ఉన్నవి మాత్రమే ఇజ్రాయెల్లోని లక్ష్యాలను చేరుకోగలవు. ఇక యుద్ధ విమానాల వలే ఇవి వాతావరణం నుంచి ఆక్సిజన్ను ప్రొపెల్లన్లోకి తీసుకోవు. దీనికి తోడు బాలిస్టిక్ క్షిపణులు చేరే ఎత్తులో ఆక్సిజన్ తక్కువగానీ అసలు లేని పరిస్థితిగానీ ఉంటుంది. ఈ నేపథ్యంలో కంబస్టన్ కోసం కచ్చితంగా ఇంధనం, ఆక్సిడైజర్ ఉండి తీరాల్సిందే. దీనిని దృష్టిలో పెట్టుకొని బాలిస్టిక్ క్షిపణులను రెండు రకాలుగా విభజించారు. ఇక ద్రవ ఇంధనంతో పనిచేస్తే.. రెండోది ఘన ఇంధనంతో పనిచేస్తుంది. ఇరాన్ వద్ద 2,000కు పైచిలుకు బాలిస్టిక్ క్షిపణులున్నట్లు ఇజ్రాయెల్ అంచనావేసింది.
ఇక ఇరాన్ వద్ద ఉన్న దీర్ఘశ్రేణి షహాబ్ క్షిపణుల్లో ద్రవ ఇంధనాన్ని వినియోగిస్తున్నారు. వీటిని ప్రయోగించడానికి మిసైల్లో ఇంధనం నింపడం ఓ కఠిన ప్రక్రియ. రెండు వేర్వేరు ట్యాంకుల్లో ఇంధనం, ఆక్సిడైజర్ను నింపాలి. దీనికి కొంత సమయం పట్టడంతోపాటు.. ప్రమాదకరమైన ప్రక్రియ. దీనికి ఒకే చోట ఉండే లాంచ్ఇన్ఫ్రాస్ట్రక్చర్, అదనపు సిబ్బంది అవసరం. ఈ దశలో క్షిపణి శత్రువు ఉపగ్రహాలు, నిఘా విమానాల కంటపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లోనే ఈ ప్రక్రియను చేపడతారు.ఇక ఇరాన్ వద్ద ఉన్న ఫతేహ్-110, జొల్ఫఘర్ క్షిపణుల్లో ఘన ఇంధనం వినియోగిస్తారు. దీనిలో ఆక్సిడైజర్ కూడా కలిసే ఉంటుంది. దీనిని ఎప్పుడంటే అప్పుడు ప్రయోగించవచ్చు. శత్రువుపై మెరుపుదాడులకు వీటిని వాడతారు. ఈ క్షిపణులను ఒక్కసారి ఇగ్నైట్ చేస్తే ఆపడం సాధ్యం కాదు. ఇరాన్ ద్రవ, ఘన ఇంధన క్షిపణులు కలిపి వాడుతోంది. తమ ప్లాట్ఫామ్లు, ట్రక్కులు వెంటనే శత్రువు కంటపడకుండా కాపాడుకొంటూ..



ప్రత్యర్థులను దెబ్బతీసి భయపెట్టడమే దాని వ్యూహం.
మూడో వంతు లాంచర్లను ధ్వంసం చేసిన ఇజ్రాయెల్..
ఇరాన్ వద్ద ఎన్ని క్షిపణులున్నా.. ప్రయోగించాలంటే లాంచర్లు చాలా అవసరం. అందుకే ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు, డ్రోన్లు వ్యూహాత్మకంగా వాటిపై గురిపెట్టాయి. నిన్నటి వరకు తాము ఉపరితలంపై నుంచి ఉపరితలానికి క్షిపణులు ప్రయోగించే 120 లాంచర్లను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఇది ఇరాన్ మొత్తం లాంచర్లలో 3వ వంతుకు సమానమని పేర్కొంది. ఇప్పటికీ దాని వద్ద భారీ సంఖ్యలో క్షిపణులు, లాంచర్లు ఉన్నాయని మిలిటరీ అధికారులు బలంగా నమ్ముతున్నారు. చాలా వరకు పర్వతాలను తొలిచి నిర్మించిన సొరంగాల్లో భద్రపర్చినట్లు భావిస్తున్నారు.



# ఆత్మీయ అతిథులుగా యోగి ఆదిత్యనాథ్, పవన్ కల్యాణ్, డా.గజల్ శ్రీనివాస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హిందూ మున్నని సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకం గా మధురైలో ఈ నెల 22 వ తారీఖున మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్ర 8 గంటల వరకు మురుగన్ భక్తుల మహా సమ్మేళనాన్ని అమ్మ తిడల్, పాండి కొవిల్ సమీపంలో ఏర్పాటు చేశామని , షుమారు 3 లక్షలమంది కి పైగా భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ నుండి హాజరు కానున్నారని హిందూ మున్నని అధ్యక్షులు కాడేశ్వర సుబ్రహ్మణ్యయన్ , సంస్థ ప్రతినిధి ఎలంగోవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ అదిత్యనాథ్, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సేవ్ టెంపుల్స్ భారత్ జాతీయ అధ్యక్షులు , ముమ్మరులు గిన్నీస్ ప్రపంచ రికార్డుల గాయకులు డా.గజల్ శ్రీనివాస్ లు ఆత్మీయ అతిథులుగా పాల్గొననున్నారని తెలిపారు.సనాతన ధర్మ హిందూ బంధువులు పెద్ద యెత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలువు నిచ్చారు.. వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు ప్రత్యేక సాంస్కృఎతిక, భక్తి కార్యక్రమాలు వుంటాయని నిర్వాహకులు తెలిపారు.

# యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం

- యోగా దినోత్సవ సందేశంతో ప్రధాని లేఖ
- జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం
- ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు



అమరావతి: జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలు యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు.

'ఈ ఏడాది జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సం ఘనంగా జరుపుకోనున్నాం. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించాం. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకం. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని “యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం” (%శీస్త్రు టశీతీ నావవ ఋబతీష్త్ర, నావవ ఎముశ్రీ్త్ర%) అనే థీమ్తో ముందుకు వెళ్తున్నాం. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుంది.

యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. ఇది శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుంది. యోగా సమగ్రమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుంది. శారీరకంగా, మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన, ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనం. యోగా ద్వారా మనం స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా, వేగంగా సాధించగలుగుతాం. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలైనంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలి” అని ప్రధాని లేఖలో పేర్కొన్నారు.



## రేణిగుంట ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు

### తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల: రేణిగుంట ఎయిర్పోర్టుకు శ్రీవారి పేరు పెట్టాలని ధర్మకర్తల మండలి ప్రతిపాదించిందని, పేరు మార్పుపై ఏవియేషన్ సంస్థకు లేఖ రాయాలని నిర్ణయించినట్టు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ధర్మకర్తల మండలి అత్యవసర భేటీ ముగిసింది. అనంతరం సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు. “బెంగళూరులో శ్రీవారి ఆలయం నిర్మించాలని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కోరారు. ప్రస్తుతం బెంగళూరులో ఉన్న శ్రీవారి ఆలయం చిన్నగా ఉంది. పెద్ద ఆలయం నిర్మించాలని డీకే కోరారు. స్థలం కేటాయించగానే ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం. తితిదేకు 100 విద్యుత్ బస్సులు కేటాయిస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. తితిదే ఉచిత ఎలక్ట్రిక్ బస్సుల వల్ల తిరుమలలో భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. తిరుపతిలో సీఎస్ఐఆర్ పెద్ద ల్యాబ్ ఏర్పాటు కానుంది. ల్యాబ్ నిర్మాణానికి స్థలం లీజు పద్ధతిలో కేటాయించాలని నిర్ణయించాం. ఈ ల్యాబ్ ద్వారా నెయ్యి, నీరు, పప్పుధాన్యాల నాణ్యతను అధికారులు పరిశీలిస్తారు. సమరసత్తా ఫౌండేషన్ సహకారంతో అర్చక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాం. తితిదేకి చెందిన ఏడు పాఠశాలల్లో దాదాపు 1600 మంది విద్యార్థులకు మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తాం. తితిదే విద్యాసంస్థల్లో విద్యార్థులకు సనాతన ధర్మం, తెలుగు సాంస్కృతిక వైభవంపై శిక్షణ ఇవ్వడానికి మన వారసత్వం పేరుతో కార్యక్రమం చేపడుతున్నాం. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన సౌభాగ్యం పేరుతో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి” అని తితిదే ఛైర్మన్ తెలిపారు. ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు ఈ భేటీకి హాజరయ్యారు.

# రెడ్ జోన్ పరిధిలోకి ఆర్కే బీచ్ ఏరియా

- జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగాంధ్ర 2025 కోసం ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు
- ప్రధాన వేదికగా ఆర్కే బీచ్ ఎంపిక



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ ఏరియా తాత్కాలిక రెడ్ జోన్ పరిధిలోకి వచ్చింది. నేటి నుంచి 96 గంటల పాటు ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. నావల్ కోస్ట్ బ్యాటరీ నుంచి పార్క్ హోటల్ జంక్షన్ వరకు ఆంక్షలు కొనసాగుతాయని వైజాగ్ సిటీ పోలీసు కమిషనర్ తెలిపారు.

5 కిలో మీటర్ల పరిధిలో ప్రైవేట్ డ్రోన్లను ఎగురవేయడం, నిరసనలు, ర్యాలీలు చేపట్టడం లాంటి కార్యక్రమాలను నిషేధిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. జూన్ 17 ఉదయం 10 గంటల నుంచి జూన్ 21 ఉదయం 10 గంటల వరకు నాలుగు రోజుల పాటు బీచ్ ఏరియా రెడ్ జోన్ పరిధిలో ఉంటుంది.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న ప్రధాని నరేంద్ర మోదీ విశాఖకు రానున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్ వంటి ప్రముఖులు అంతర్జాతీయ యోగాడేలో పాల్గొనున్నారు.

యోగాంధ్ర 2025 కోసం ప్రధాన వేదికగా ఆర్కే బీచ్ను ఎంపిక చేశారు. లక్షల మంది వేడుకల్లో పాల్గొననున్నారు. యోగా దినోత్సవం రోజు ఉదయం 5:30 గంటల నుంచి ప్రజలకు వేదిక వద్దకు అనుమతి ఉంటుంది. ప్రధాని మోదీ ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రధాని ప్రసంగం అనంతరం కార్యక్రమం ముగుస్తుంది.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది.

గిన్నీస్ బుక్ సహా 22 రికార్డుల్లో నమోదు అయ్యేలా భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు యోగాభ్యాసంలో 3.5 లక్షల మందిపాల్గొననున్నారు. మొత్తం 5 లక్షల మందితో ఇంటర్నేషనల్ యోగా డే జరగనుంది. ప్రధాన మంత్రి సమక్షంలో విశాఖ యోగా డే డిక్లరేషన్ ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా యోగాను నిరంతర ప్రక్రియగా ప్రమోట్ చేయాలని నిర్ణయం తీసుకుంది.


## ప్రమాదంలో వైకాపా ఉనికి

### భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి



విజయవాడ: కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో వైకాపా ఉనికి ప్రమాదంలో పడిందని భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. వైకాపాకి భవిష్యత్తు ఉంటుందా లేదా అనే భయంతోనే ఆ పార్టీనేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం 42 లక్షల మందికి ఇస్తే ఇవాళ తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మందికి లబ్ధి చేకూర్చారని గుర్తు చేశారు. గతంలో ఈ పథకానికి కేవలం రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తే.. ఇవాళ రూ.10వేల కోట్లు ప్రభుత్వం లబ్ధిదారులకు ఇస్తుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం... జోడెద్దుల బండిలా రాష్ట్రంలో పాలన సాగుతోందని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో నవరత్నాలను అమలుచేయడంలో విఫలమయ్యారని.. ప్రధానంగా రోడ్ల పరిస్థితిపై ఆనాటి పాలకులను ప్రజలు ప్రశ్నించారని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తం కండి



అమరావతి : ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరిగిపోయింది. టెక్నాలజీతో పాటు సైబర్ నేరాల కూడా వేగంగానే పెరుగుతున్నాయి. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, సోషల్ మీడియా ఖాతాలపై సైబర్ దాడులు జరగడం అనేది నేడు సర్వసాధారణంగా మారిపోయింది. తాజాగా ఇలానే ఓ రైతు తన ఫోన్కు వచ్చిన లింకును క్లిక్ చేసి యాప్ను డౌన్లోడ్ చేయడంతో తన బ్యాంక్ ఖాతాలోని డబ్బులు పోగొట్టుకున్నాడు. కాగా ఇలాంటి వాటి బారిన పడకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. అవేంటో తెలుసుకుందాం పదండి..

ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ ల వినియోగం పెరగడంతో సోషల్ మీడియా ఖాతాలైన వాట్సాప్, టెలిగ్రామ్లలో తెలియని మొబైల్ ఫోన్ నంబర్లు, గ్రూపుల నుండి బ్యాంఒకుల ) ఫైల్స్ తరచుగా వస్తున్నాయి. కొన్ని ఫైల్స్లో మాల్వేర్ ), స్పైవేర్ ( లేదా ట్రోజన్ ) కోడ్లు ఉంటున్నాయి. యూజర్ తెలియకుండా ఏపికె ఫైల్ను క్లిక్ చేస్తే. వెంటనే వారి ఫోన్లో ఉన్న వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, పాస్వర్డ్స్, కాంటాక్ట్స్, మెసేజ్లు, గ్యాలరీ ఫైల్స్ వంటి వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతిలోకి వెళు న్నాయి. వాళ్ళు ఒకే ఒక్క క్లిక్తో యూజర్స్ ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని ఖాళీ చేయడంతో పాటుగా మొబైల్లో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా బ్లాక్ మెయిలింగులకు దిగుతున్నారు.

తాజాగా ఇలానే ఓ రైతు తన ఫోన్కు వచ్చిన లింక్ను క్లిక్ చేసి యాప్ను డౌన్లోడ్ చేయడంతో తన బ్యాంక్ ఖాతాలోని డబ్బులు పోగొట్టుకున్నాడు. సత్యసాయి జిల్లా కనగానిపల్లి ప్రాంతానికి చెందిన ఒక రైతు వాట్సప్కు కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ఐఇఎం పేరుతో నకిలీ ఏపికె ఫైలు రాగా ఆ రైతు దానిని అధికారిక యాప్గా భావించి డౌన్లోడ్ చేయడంతో ఆ రైతు యొక్క ఓఎస్బిఐ బ్యాంకు ఖాతా నుండి 94,000 రూపాయలను సైబర్ నేరగాళ్లు కాజేశార్. దీంతో మోసపోయిన బాధితులు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..ప్రమాదకర ఫైల్స్ ను డౌన్లోడ్ చేయవద్దు.గూగుల్ ప్లే స్టోర్ నుండి మాత్రమే యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలి.యాప్ అనుమతులను పూర్తిగా పరిశీలించడం. ఒక యాప్కు అవసరం లేని పర్మిషన్లు ఇవ్వవద్దు మీ ఫోన్లో గూగుల్ ప్లే ప్రొటెక్షన్ను ఆన్ చేసి ఉంచండి.ఆధునిక యాంటీ వైరస్/మొబైల్ సెక్యూరిటీ అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసుకోవడం. వంటి నమ్మదగిన యాంటీ వైరస్ యాప్లను మొబైల్లో ఇన్ స్టాల్ చేసుకోవడం.బ్యాంకింగ్ యాప్లు ఉపయోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, అధికారిక బ్యాంకింగ్ యాప్ లతో మాత్రమే లావాదేవీలు జరపడం.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండి, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, అపరచితుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు స్పందించకుండా ఉండటం, బ్యాంకింగ్ లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండా అప్రమత్తతతో వ్యవహరిస్తేనే సైబర్ నేరాలకు చెక్ పెట్టొచ్చు అంటున్నారు సైబర్ పోలీసులు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారినపడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్కు కాల్ చేయడం ఫిర్యాదు చేయవలసిందిగా కోరుతున్నారు.

## 600 మంది ఫోన్లు ట్యాప్

## బాధితుల్లో జర్నలిస్టులు, సినీ, రాజకీయ ప్రముఖులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు
- 2023 ఎన్నికలకు రెండు నెలల ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. 2023 ఎన్నికలకు రెండు నెలల ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గుర్తించింది. ఇప్పటి వరకు దాదాపు 600 మందికి పైగా ఫోన్లు ట్యాప్ అయ్యాయని అధికారుల దర్యాప్తులో తేలింది. బాధితుల్లో జర్నలిస్టులు, సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితులు ఒక్కొక్కరుగా జూబ్లీహిల్స్ పీఎస్కు వచ్చి వాంగ్మూలం ఇస్తున్నారు. బాధితులు చెప్పిన వివరాల మేరకు ప్రభాకర్రావుతో పాటు నలుగురు నిందితులను కూడా కలిపి విచారించాలని సిట్ భావిస్తోంది. ప్రతి రోజు ఉదయం 2గంటల పాటు ప్రభాకర్రావు తమకు బ్రీఫింగ్ ఇచ్చే వారని నలుగురు నిందితులు సిట్ అధికారులకు తెలిపారు. పోల్-2023 వాట్సాప్ గ్రూప్పై ప్రధానంగా ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నించనుంది. అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్రెడ్డికి సన్నిహితులు గాలి అనిల్, వినయ్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేసి స్వాధీనం చేసుకున్న డబ్బుపై కూడా సిట్ ఆరా తీసింది. పొంగులేటి, రాజగోపాల్ రెడ్డికి చెందిన కంపెనీల డబ్బును ఫోన్లు ట్యాప్ చేసి టాస్క్ ఫోర్స్ ద్వారా స్వాధీనం చేసుకున్నట్లు గుర్తించారు. 2023 ఎన్నికల సమయంలో ట్యాపింగ్ బాధితుల్లో భారాస నేతలు కూడా ఉన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారి ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ ఇప్పటికే ఆధారాలు సేకరించింది.

## ఘనంగా ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ ఈవెంట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు నట దిగ్గజం ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను దేశ విదేశాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా సాగాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్, టీడీపీ పొలిటికల్ సెక్రటరీ టీజీ జనార్ధన్, టీఎఫ్ పీసీ సెక్రటరీ, ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ – తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. సినీ రంగంతో పాటు రాజకీయాల్లోనూ తన ప్రత్యేకత చూపించారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు ఉన్నాయని నిరూపించారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని దేశ దేశాల్లో ఘనంగా నిర్వహించుకున్నాం. ఆ సక్సెస్ ను పురస్కరించుకుని ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించుకుంటున్నాం. ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న మా టీడీ జనార్ధన్ గారికి ఇతరులకు నా అభినందనలు తెలియజేస్తున్నా. మేము విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి తెలుగు వారు ఎన్టీఆర్ పట్ల చూపించిన అభిమానం మాటల్లో చెప్పలేనంత సంతోషాన్ని కలిగించింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఉన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, ఆయన స్ఫూర్తిని ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా తెలుగు ప్రజలకు చేరువచేయాలి. అన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించాం. మొదటి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు గారితో పాటు ఏఎన్నార్, కృష్ణ, చిరంజీవి, దగ్గుబాటి వారి కుటుంబాల నుంచి అతిథులుగా పాల్గొన్నారు. ఆ తర్వాత అమెరికాలో కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం గురించి తెలిసి దేశ విదేశాల్లోని అన్నగారి అభిమానులు మా దేశంలో నిర్వహిస్తాం అంటూ ముందుకొచ్చారు. అలా దుబాయ్, సింగపూర్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి 8 దేశాల్లోని 13 నగరాల్లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం జరిపారు. ఇటీవల ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లో జరిగిన కార్యక్రమాల్లో రామకృష్ణ గారు, చంద్రమోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, నారా రోహిత్, బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఎన్టీఆర్ వంటి గొప్ప నటుడు లేరు. ఆయన గొప్పదనం ఈతరం వారికి తెలిసేలా మొదట్లో ఒక వెబ్ సైట్ లాంఛ్ చేశాం, ఆ తర్వాత ఎన్టీఆర్ ప్రసంగాలతో భగీరథ గారు రచన చేసిన బుక్ ప్రింట్ చేశాం. ఇంకా ఆయన చరిత్రను చిరకాలం తెలుగు వారికి అందించేలా మీ దగ్గర ఉన్న ఫొటోస్, వీడియోస్ కూడా మాకు పంపవచ్చు.

వాటిని కూడా గ్రంథస్థం చేస్తాం భావజాలం ప్రజల్లోకి తీసుకెళ్తానికి కమిటీ కృషికి ధన్యవాదాలు అన్నారు. టీఎఫ్ పీసీ సెక్రటరీ, ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ – ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం దేశ దేశాల్లో ఘనంగా జరగడం సంతోషకరం. నటుడిగా, ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ గురించి ఎన్నేళ్లయినా చెప్పుకోవచ్చు. సినీ రంగంలో హీరోగా వెలుగుతున్నప్పుడు బాలీవుడ్, హాలీవుడ్ నుంచి ఆఫర్స్ వచ్చినా మన తెలుగు సినీరంగం, తెలుగు ప్రేక్షకులకే నా నటన అంకితమని చెప్పి ఆ అవకాశాలు తిరస్కరించిన ఏకైక నటుడు ఎన్టీఆర్. ఆయన శతజయంతి వేడుకల్ని నిర్వహించేందుకు అప్పటి ఏపీ ప్రభుత్వ పాలకులు అనుమతి ఇవ్వలేదు, ఇక్కడ హైదరాబాద్ లోనూ అనేక ప్లేస్ లు మార్చి చివరకు కైత్లాపూర్ లో అనుమతి ఇచ్చారు. ఎలాంటి సహకారం అందించలేదు. అందుకే అటు ఏపీలో, ఇటు తెలంగాణలో ప్రజలు ప్రభుత్వాలను మార్చేశారు. ఇప్పుడు ఏపీలో చంద్రబాబు గారు ఎన్టీఆర్ జయంతి రోజైన మే 28ని సెలవు దినంగా ప్రకటించారు. ఇక్కడ రేవంత్ రెడ్డి గారు ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్ ప్రకటించారు. మొదటగా బాలకృష్ణ గారికి ఆ అవార్డ్ ఇవ్వడం ఆనందకరం. బాలకృష్ణ గారు నటుడిగా తాతమ్మ కల మూవీ నుంచి చూస్తే 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఆయనకు పద్మభూషణ్ ఇవ్వడం సముచిత గౌరవం ఇచ్చినట్లయింది. అన్నారు.

# జస్ప్రీత్ బుమ్రా.. గ్లెన్ మెక్‌గ్రాత్ లాంటోడు



ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ స్టువర్ట్ బ్రాడ్ టీమ్ఇండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఆసీస్ మాజీ దిగ్గజ బౌలర్ గ్లెన్ మెక్గ్రాత్తో పోల్చాడు.

బ్యాటర్లను తన బంతులతో బురిడీ కొట్టించగల నైపుణ్యం బుమ్రాలో ఉందన్నాడు. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్లో అతడి ప్రదర్శన ఆకట్టుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశాడు.

'బుమ్రా బౌలింగ్ వేసే ముందు రన్అప్ను చూస్తే అతడు 70 మైళ్ల వేగంతో బంతి విసిరేలా కనిపిస్తాడు. కానీ అతడు విసిరిన బంతి 90 మైళ్ల వేగంతో బ్యాటర్ను తాకుంది. నేను షోయబ్ అక్తర్ను ఎదుర్కొన్నప్పుడు అతడు 100 మైళ్ల వేగంతో పరిగెత్తుకుంటూ వచ్చి 100 మైళ్ల వేగంతో బంతులేసేవాడు. బుమ్రా చాలా తక్కువ రన్అప్తో బౌలింగ్ వేస్తాడు. అందుకే అతడి బంతుల్లో నియంత్రణ ఉంటుంది. గ్లెన్ మెక్గ్రాత్ కూడా చాలా నియంత్రణగా బౌలింగ్ వేసేవాడు. ప్రస్తుతం బుమ్రా కూడా అతడిలానే బంతులు సంధిస్తున్నాడు' అని స్టువర్ట్ బ్రాడ్ ఓ పాడ్కాస్ట్లో ఇంగ్లండ్ బ్యాటర్ జోస్బట్లర్తో అన్నాడు.

అలాగే ఇంగ్లండ్ టీమ్ బుమ్రా గురించి ఏం ఆలోచిస్తుందో కూడా స్టువర్ట్ బ్రాడ్ చెప్పాడు. 'జస్ప్రీత్ బుమ్రా ఈ అయిదు టెస్ట్ మ్యాచ్ల సిరీస్లో పూర్తి మ్యాచ్లు ఆడలేడు. ఇంగ్లండ్ టీమ్ కూడా అదే కోరుకుంటోంది. అతడు అన్ని మ్యాచ్లు ఆడితే.. చాలా వికెట్లను తన ఖాతాలో వేసుకుంటాడు' అని అన్నాడు.

బుమ్రా వర్క్లోడ్ కారణంగా ఇంగ్లండ్ సిరీస్లో కొన్ని టెస్ట్ మ్యాచ్లు మాత్రమే ఆడగలడు. ఈ విషయాన్ని బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ ధ్రువీకరించారు.

# ఆసియా కప్ జట్టులో సౌమ్య



దిల్లీ: థాయ్లాండ్లో జరిగే ఏఎఫ్సీ మహిళల ఆసియాకప్ ఫుట్బాల్ క్వాలిఫయర్స్లో పాల్గొనే భారత జట్టులో తెలంగాణ అమ్మాయి గుగులోత్ సౌమ్య చోటు దక్కించుకుంది. సోమవారం భారత కోచ్ క్రిస్పిన్ ఛెత్రి 24 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించాడు. 34 జట్లు తలపడుతున్న ఈ క్వాలిఫయర్స్ టోర్నీలో గ్రూప్-బిలో ఉన్న భారత్.. ఈనెల 23న మంగోలియాతో పోటీని ఆరంభిస్తుంది. తర్వాత 29న తిమోర్, జులై 2న ఇరాక్, 5న థాయ్లాండ్తో తలపడనుంది. గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచే జట్లు 2026 మార్చిలో ఆస్ట్రేలియాలో జరిగే ఆసియాకప్ బెర్తు సాధిస్తాయి. 2027లో బ్రెజిల్లో జరిగే ప్రపంచకప్కు ఆసియాకప్ అర్హత టోర్నీ. క్వాలిఫయర్స్ పోటీల కోసం భారత్ మెరుగ్గానే సిద్ధమైంది. బెంగళూరులోని పదుకొనె-ద్రవిడ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ సెంటర్లో ఆరు వారాలు శిక్షణ తీసుకుంది. ఉజ్బెకిస్థాన్తో రెండు స్నేహపూర్వక మ్యాచ్లు ఆడింది.

## అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

### 2 ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



అమరావతి : అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. 2018 నుంచి పెండింగ్లో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ రెండింటిని రూ.2787 కోట్లతో నిర్మించనున్నారు. ఇందులో రూ.1329 కోట్లతో కేంద్ర ఉద్యోగులకు క్వార్టర్లతో పాటు రూ.1458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. ఈ ప్రాజెక్టులు 2018 నుంచి పూర్తి కావాల్సి ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం మారడంతో గత ఐదు సంవత్సరాలు ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిపై దృష్టి పెట్టి పనులను పూర్తి చేసేలా కేంద్రానికి నివేదించామని వివరించారు. ఈ క్రమంలో ఇవాళ రెండు పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు మనోహర్లాల్ ఖట్టర్, నిర్మల సీతారామన్తో పాటు ప్రధాని మోదీకి ఏపీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## మిలియన్ వ్యూస్‌తో "రాజా సాబ్" టీజర్



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "రాజా సాబ్" సినిమాకు వేసిన భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణ కాబోతోంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను రూపొందించారు. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. "రాజా సాబ్" హవేలీ సెట్ గురించి ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ స్పందిస్తూ – హవేలీలోని ప్రతి అడుగు ఒక ఎమోషన్ ను వ్యక్తీకరిస్తుంది. చూసేందుకు మాత్రమే హాంటెడ్ హౌస్ లా ఉండటం కాదు. హాంటెడ్ హౌస్ లో మనమంతా ఉన్న ఫీల్ కలిగిస్తుంది. ఈ హవేలీ చూస్తుంటే మీకు కథలోకి వెళ్లిన అనుభూతి కలుగు తుంది. అన్నారు. జూన్ 16 సోమవారం "రాజా సాబ్" టీజర్ లాంఛ్ తో పాటు నేషనల్, స్టేట్ మీడియాకు ఈ హవేలీని ప్రత్యక్షంగా చూపించబోతున్నారు. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్" ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాం ప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో నటిస్తుండటంతో "రాజా సాబ్" సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.

## "తమ్ముడు" నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'భూ అంటూ భూతం..' రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేనమామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. 'భూ అంటూ భూతం..' పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. 'భూ అంటూ భూతం..' పాట ఎలా ఉందో చూస్తే – 'భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువ్వు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుంది పాట.

## విజయ్ సేతుపతి, పూరి కాంబోలో సంయుక్త



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హై-ఆక్టేన్ కథలకు పాపులరైన పూరి, తన సిగ్నేచర్ మాస్, కమర్షియల్ స్టయిల్ ని విజయ్ సేతుపతి మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో బ్లెండ్ చేసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతున్నారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మిస్తారు. అన్ని ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీలు పూర్తయ్యాయిఈ సినిమాలోని కీలక నటీనటులను నిర్మాతలు ఒకరి తర్వాత ఒకరిని అనౌన్స్ చేస్తున్నారు. టబు, దునియా విజయ్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు, టాలీవుడ్ లక్కీ చార్మ్‌గా సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇది రెగ్యులర్ హీరోయిన్ పాత్ర కాదు. సంయుక్త పాత్ర కథనంలో కీలకంగా ఉంటుంది. ఎమోషనల్ డెప్త్, పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే పాత్రలో కనిపించబోతున్నారు. కథ, ఆమె పాత్రతో సంయుక్త చాలా థ్రిల్ అయ్యింది. షూటింగ్ స్టార్ట్ చేయడానికి ఆసక్తిగా వుంది. ఫస్ట్ షెడ్యూల్ కోసం లొకేషన్లను ఖరారు చేయడానికి టీం ఇటీవల హైదరాబాద్, చెన్నైలలో రెక్కీని పూర్తి చేసింది. జూన్ చివరి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

## '8 వసంతాలు'లోని ఎమోషన్స్ చాలా డీప్ గా కనెక్ట్ అవుతాయి



పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'మను' సినిమా తర్వాత ఆరేళ్ల గ్యాప్ వచ్చింది కదా... ఇంత టైం పట్టడానికి కారణం?**

కొన్ని కథలపై వర్క్ చేశాను. అయితే '8 వసంతాలు' మెయిన్ ప్రాయారిటీ. స్త్రీ కోణం లోకి వెళ్లి ఆ సున్నితత్వాన్ని పట్టుకోవడానికి, కథ రాయడం కంటే స్త్రీ దృక్కోణాన్ని డెవలప్ చేసుకోవడానికి ఎక్కువ టైం పట్టింది. ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్ తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది.

**ఇంత బరువైన పాత్ర కోసం అనంతిక సునీల్‌కుమార్‌ను ఎంపిక చేయడానికి కారణం?**

నేను రాసుకున్న పాత్రకు అనంతిక పర్ఫెక్ట్ యాప్ట్. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తను ఈ పాత్రను ఎలా చేస్తుందో అనే డౌట్ ఎప్పుడూ లేదు. తను చక్కగా తెలుగు మాట్లాడుతుంది. శుద్ధి అయోధ్య పాత్రకు పూర్తి న్యాయం చేసింది.

**టీజర్, ట్రైలర్‌లో వాడిన భాష, కవిత్వం ఇప్పటి జెన్‌జీ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందా?**

మేము గ్రాంధికం వాడలేదు. 'ప్రేమంటే మనం చేరాల్సిన గమ్యం కాదు, చేయాల్సిన ప్రయాణం' అని ఓ డైలాగ్ ఉంది. ఇందులో గమ్యం, ప్రయాణం పేర్లతో సినిమాలు వచ్చాయి. మేము కొత్తగా తీసుకొచ్చినవి ఏమీ లేవు. సినిమాలో రెండు పాత్రలు కూడా రచయితలే. ఆ పాత్రలు సహజసిద్ధంగా అలానే మాట్లాడుతాయి. భాషను బ్రతికించే శక్తి సినిమాకే ఉంది. సినిమాకి ఒక పవర్ ఉంది. ఎవరో ఒకరు ఆ భాష చూసి ఇష్టాన్ని పెంచుకోవచ్చు. నేను ఒక ప్రయత్నం చేశాను. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎంతోమంది అభినందిస్తూ మెసేజులు చేస్తున్నారు.

## జూలై 11న 'ఓ భామ అయ్యో రామ'



సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రాన్ని జూలై11న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఖర్చు విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. తప్పకుండా ఈ చిత్రం సుహాస్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. జూలై 11న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు థియేటర్‌లో ఎంజాయ్ చేస్తారు' అన్నారు.



## 'విరాటపాలెం :పిసి మీనా రిపోర్టింగ్'

'రెక్కీ' లాంటి సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ తరువాత 'విరాటపాలెం : పిసి మీనా రిపోర్టింగ్' అనే ఓ ఉత్కంఠ రేపే వెబ్ సిరీస్‌తో మేకర్లు రాబోతోన్నారు. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన 'విరాటపాలెం : పిసి మీనా రిపోర్టింగ్' వెబ్ సిరీస్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోంది. అభిజ్ఞా వూతలూరు, చరణ్ లక్కరాజు నటించిన ఈ సిరీస్ జూన్ 27న జీ5లో మాత్రమే ప్రీమియర్ కానుంది. భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా జీ5 దూసుకుపోతోంది. గ్రామీణ వాతావరణం, ప్రకృతి సౌందర్యాల నడుమ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా సరికొత్త తెలుగు ఒరిజినల్ సిరీస్ 'విరాటపాలెం: %భాజ% మీనా రిపోర్టింగ్'ను ప్రదర్శించడానికి జీ5 సిద్ధంగా ఉంది. గ్రామంలో ఉండే రహస్యాలు, దాన్ని ఛేదించేలా ఇంట్రెస్టింగ్‌గా సాగే ఇన్వెస్టిగేషన్ అన్నీ కలిపి సీటు అంచున కూర్చునేలా ఈ వెబ్ సిరీస్‌ను నిర్మిస్తున్నారు.



1980ల నాటి మారుమూల, భయానక గ్రామమైన విరాటపాలెం చుట్టూ ఈ కథ తిరుగు తుంది. ఆ ఊరికి ఉన్న శాపం, ప్రతి వధువు తన పెళ్లి రోజున మరణించడం, దీంతో దశాబ్ద కాలంగా ఏ వివాహం జరగకపోవడం వంటి అంశాలతో కథ ముందుకు సాగుతుంది. అలా చివరకు పెళ్లిళ్లు అనేవి జరగకుండా గ్రామం భయంతో స్తంభించిపోతుంది. ఒక పోలీసు కానిస్టేబుల్ (అభిజ్ఞ వూతలూరు) ఆ గ్రామానికి రావడం, అక్కడి శాపం గురించి తెలుసుకోవ డం, ఆ రహస్యాన్ని ఛేదించడం అనే ఉత్కంఠభరితమైన కథనంతో అందరినీ ఆకట్టుకునేలా ఈ సిరీస్ ఉండబోతోంది.

## క్రేజీ కాంబో టైటిల్ గ్లింప్స్



నువ్విలా,జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో ఓ క్రేజీ మూవీ రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ ను ఈ నెల 19న రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీకి నిఖిల కోనేరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఓ డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా హవీష్, నక్కిన త్రినాథరావు మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తుండగా..నిజార్ షఫీ సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.

## 'సయారా' కొత్త పాట ప్రమోషన్‌లో మోహిత్ సూరి

యష్ రాజ్ ఫిల్మ్స్, మోహిత్ సూరి కాంబోలో రూపొందుతున్న 'సయారా' బెస్ట్ మ్యూజికల్ ఆల్బమ్‌గా మారుతోంది. చార్ట్‌బస్టర్ సయారా టైటిల్ ట్రాక్ తర్వాత జుబిన్ నౌటియాల్ పాడిన 'బర్బాద్' కూడా బ్లాక్ బస్టర్ అయింది. ఇక ఇప్పుడు మూడవ పాటను రిలీజ్ చేశారు. ఇండియన్ సెన్సేషనల్ సింగర్ విశాల్ మిశ్రా ఈ థర్డ్ సింగిల్ 'తుమ్ హెూ తో'ని ఆలపించారు. ఈ పెప్పీ లవ్ ట్రాక్‌ను మేకర్స్ జూన్ 17 నాడు విడుదల చేశారు. ఈ మూడో పాట రిలీజ్ సందర్భంగా మోహిత్ సూరి మాట్లాడుతూ.. '12 సంవత్సరాల క్రితం విశాల్ నన్ను కలవడానికి వచ్చినప్పటి నుండి నేను, తను కలిసి ఓ ప్రత్యేకమైన సినిమా కోసం పనిచేయాలని అనుకున్నాము. మేము సరైన క్షణం కోసం వేచి చూస్తున్నాం. చివరకు అది సయారాతో నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నా పాటలే అతన్ని సంగీత ప్రపంచంలోకి తీసుకు వచ్చాయని, అవే స్ఫూర్తి నింపాయని విశాల్ చెప్పడం నాకు ఎంతో ఆనం దంగా అనిపించింది. మన పని ఎవరిపైన అయినా ఇలాంటి ప్రభావాన్ని చూపుతుందని తెలుసుకున్నప్పుడు అదొక గొప్ప అనుభూతిని ఇస్తుంది. సంగీతానికి ప్రజల హృదయాలను తాకే సామర్థ్యం ఉందని, అది చాలా స్వచ్ఛమైన మాధ్యమమని నేను ఎప్పుడూ భావించాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044